


వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

| హైదరాబాద్ | సంపుటి : 24 | సంచిక : 302 | ది. 12-2-2026 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| HYDERABAD | Vol.No : 24 | Issue No : 302 | Date :12-2-2026 | Thursday | Pages : 8 | Rs.1/- |

**ఖాళీ నివేశన స్థలం దస్తావేజులు పోయినవి**

కృష్ణాజిల్లా, గుడివాడ రూరల్ మండలం, దొండపాడు గ్రామానికి చెందిన చోరగుడి శ్రీనివాసరావు గారి భార్య సునీత కు చెందిన 242 చదరపు గజముల ఖాళీ నివేసన స్థలంకు సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. దొండపాడు నుంచి గుడివాడ బంటుమిల్లి రోడ్డు మీదగా రైతు బజార్ కి వస్తుండగా మార్గ మధ్యలో జారిపడిపోయినవి. పరిసర ప్రాంతాల్లో వెతికి చూసిన కనిపించలేదు. డాక్యుమెంట్ నెంబర్ 2537/2003. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది సెల్ నెంబర్ కు సమాచారం తెలియజేయగలరు.

**సెల్ నెంబర్...6303237137**

# తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు... ఎగ్జిట్ పోల్స్

**● తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు భారీ విజయం అంచనా ● దాదాపు 70 నుంచి 85 మున్సిపాలిటీలు గెలుచుకోనున్న అధికార పార్టీ ● బిఆర్ఎస్, బిజేపీలు చాలా వెనుకబడి ఉన్నాయని తేల్చిన సర్వేలు ● నిజామాబాద్, కరీంనగర్‌లలో బిజేపీకి, మిగిలిన కార్పొరేషన్లలో కాంగ్రెస్‌కు ఆధిక్యం ● ఫిబ్రవరి 13న వెలువడనున్న అధికారిక ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ**




హైదరాబాద్ ఫిబ్రవరి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి) తెలంగాణలో బుధవారం ముగిసిన మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించనుందని పలు ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు జరిగిన ఈ ఎన్నికల పోలింగ్ అనంతరం విడుదలైన సర్వేలన్నీ కాంగ్రెస్‌కే పట్టం కట్టాయి. ప్రధాన ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలు ఓటర్లను ఆకట్టుకోవడంలో విఫలమైనట్లు ఈ అంచనాలు స్పష్టం చేస్తున్నాయి. వివిధ సర్వే సంస్థల అంచనాలను పరిశీలిస్తే, కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన మెజారిటీ దిశగా పయనిస్తున్నట్లు కనిపిస్తోంది. పీపుల్స్ పల్స్ సర్వే ప్రకారం కాంగ్రెస్ 68 నుంచి 76 మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటుందని వెల్లడించగా, బీకాన్ సర్వే ఏకంగా 80-85 పీఠాలు గెలుచుకుంటుందని పేర్కొంది. ఇదే సమయంలో బీఆర్ఎస్ పార్టీ 8 నుంచి 36 స్థానాలకు, బీజేపీ 3 నుంచి 6 స్థానాలకు పరిమితం కావచ్చని ఈ సర్వేలు అంచనా వేశాయి. వార్డుల వారీగా చూస్తే, ఆపరేషన్ చాణక్య సర్వే మరింత లోతైన విశ్లేషణ అందించింది. మొత్తం మున్సిపల్ వార్డుల్లో కాంగ్రెస్‌కు 1400-1449 వార్డులు (48% ఓట్లు), బీఆర్ఎస్‌కు 745-793 వార్డులు (26% ఓట్లు), బీజేపీకి 358-399 వార్డులు (13% ఓట్లు) దక్కే అవకాశం ఉందని తెలిపింది. ఆశ్చర్యకరంగా జనసేన పార్టీ 30-35 వార్డులు గెలుచుకునే అవకాశం ఉందని పేర్కొనడం గమనార్హం. ఇక 7 మున్సిపల్ కార్పొరేషన్లలోనూ కాంగ్రెస్ హవా స్పష్టంగా కనిపిస్తోంది. అయితే, ఉత్తర తెలంగాణలోని నిజామాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లలో బీజేపీ ఆధిక్యం ప్రదర్శించవచ్చని పీపుల్స్ పల్స్ అంచనా వేసింది. మహబూబ్‌నగర్, మంచిర్యా ల, రామగుండం, నల్గొండ కార్పొరేషన్లలో కాంగ్రెస్ ఏకపక్ష విజయం సాధిస్తుందని తెలిపింది. కొత్తగూడెంలో కాంగ్రెస్‌కు, సీపీఐకి మధ్య గట్టిపోటీ ఉండగా, బీఆర్ఎస్ మూడో స్థానానికే పరిమితం కావచ్చని సర్వేలు చెబుతున్నాయి. సామాజిక వర్గాల వారీగా ఎస్సీ, ముస్లిం మైనారిటీ ఓటర్లు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. మొత్తం మీద, ఈ ఎగ్జిట్ పోల్స్ అంచనాలు నిజమైతే తెలంగాణ పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ తన పట్టును మరింత బలోపేతం చేసుకున్నట్లే. అయితే ఇవి కేవలం అంచనాలు మాత్రమేనని, అసలు ఫలితాలు ఫిబ్రవరి 13న జరిగే ఓట్ల లెక్కింపు తర్వాతే వెల్లడవుతాయి. ఈ ఫలితాలపై రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

## గ్రామాల అభివృద్ధికి నిధులు కటాయించినందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కలసిన ఎమ్మెల్యేలు



**అమరావతి, ఫిబ్రవరి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర ఉపముఖ్యమంత్ర పవన్ కళ్యాణ్ ని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాకి చెందిన పలువురు శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖరం కలిశారు. తమ నియోజకవర్గాల పరిధిలోని గ్రామాల్లో పల్లెపండగ 2.0, సాస్కీ నిధులతో రోడ్లు, డ్రెయిన్లతోపాటు జేజేఎం నిధులతో రక్షిత మంచినీటి పథకాల పనులు, పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టినందుకు ధన్యవాదాలు తెలిపారు. బుధవారం శాసనసభలో జరిగిన ఎన్డీఏ ఎల్పీ భేటీ అనంతరం వీరంతా పవన్ కళ్యాణ్ ని కలిశారు. కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు, మండపేట శాసనసభ్యులు వేగుళ్ల జోగేశ్వరరావు , ముమ్మడివరం శాసన సభ్యులు దాట్ల సుబ్బరాజు , అమలాపురం శాసన సభ్యులు అయితాబత్తుల ఆనందరావు తదితరులు ఉప ముఖ్యమంత్రి నీ కలసిన వారిలో ఉన్నారు.

**రూ. 65.15 కోట్ల సాస్కీ నిధులతో 4 నియోజకవర్గాల్లో 40 రోడ్ల అభివృద్ధి**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని ఆయా నియోజకవర్గాల పరిధిలో రూ. 65.15 కోట్ల సాస్కీ నిధులతో 40 ప్రధాన రోడ్లను అభివృద్ధి చేస్తున్నారు. అందులో మండపేట నియోజకవర్గానికి రూ. 22.75 కోట్లు, అమలాపురం నియోజకవర్గానికి రూ. 16.18 కోట్లు, కొత్తపేటకు రూ. 14.93 కోట్లు, ముమ్మిడివరం నియోజకవర్గానికి రూ. 11.28 కోట్లు కేటాయించారు. 216వ నంబర్ జాతీయ రహదారి నుంచి వాడపల్లి క్షేత్రానికి వెళ్లే కరకట్ట రోడ్డు నిర్మాణానికి స్థానిక శాసన సభ్యులు సత్యానందరావు అభ్యర్థన మేరకు సాస్కీ నిధుల నుంచే రూ. 6 కోట్లు పవన్ కళ్యాణ్ మంజూరు చేశారు.

**పలువురు ప్రజా ప్రతినిధులు భేటీ** శాసన సభలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని పలువురు శాసన సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, మైదుకూరు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్, గన్నవరం శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావు తదితరులు పవన్ కళ్యాణ్ ని కలసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా తమ నియోజకవర్గాల పరిధిలో పలు సమస్యలను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. శ్రీకాళహస్తిలో జరిగే శివరాత్రి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ బొజ్జల సుధీర్ రెడ్డి ఆహ్వానపత్రిక అందజేశారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న చిన జీయర్ స్వామి.



మోపిదేవి/అవనిగడ్డ; ఫిబ్రవరి 11 (వార్తాప్రభ ప్రతినిధి)కృష్ణాజిల్లా, మోపిదేవి మండలం, మోపిదేవి గ్రామంలో కొలువుతీరిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి దర్శించుకున్నారు. స్వామి దర్శనానికి ఆలయానికి విచ్చేసిన చిన జీయర్ స్వామి కి ఆలయ డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు , ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం నాగ పుట్టలో పాలు పోసి, గర్భాలయంలో కొలువుదీరిన శ్రీ స్వామివారిని దర్శించుకుని పూజలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా చిన జీయర్ స్వామి ఆలయ అర్చకులతో ముచ్చటించారు. చిన జియర్ స్వామి కి స్వామివారి చిత్రపటాన్ని,తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## వైఎస్ఆర్సిపి నాయకులను కక్షపూరితంగా గురిచేస్తున్న కూటమి ప్రభుత్వం

**జోగి రమేష్ కు మాజీ మంత్రులు అంజాద్ భాష, ఉషశ్రీ చరణ్ పరామర్శ**



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 11(వార్తా ప్రభ ప్రతినిధి):**కూటమి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కక్ష సాధింపు చర్యల్లో భాగంగా వైఎస్ఆర్సిపి నాయకులను అక్రమ కేసులు, దాడులతో వేధింపులకు గురిచేస్తుందని విమర్శించారు మాజీ మంత్రులు అంజాద్ భాష ఉషశ్రీ చరణ్. బుధవారం మాజీ మంత్రి జోగి రమేష్ ను కలిసి పరామర్శించారు. దాడి జరిగిన తీరును అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కుటుంబాలలో టార్గెట్ చేస్తూ దాడులు చేయటం దుర్మార్గమని అన్నారు. రాష్ట్రం రాక్షస పాలన చేస్తున్నారని,ప్రజాస్వామ్యం మంట కలుపుతున్నారని కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. అన్ని రాష్ట్రాల అంబేద్కర్ రాజ్యాంగం అమలు చేస్తుంటే.. రాష్ట్రంలో మాత్రం లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం అమలు జరుగుతుందని అన్నారు. పోలీసు యంత్రాగం పని చేస్తున్నదా....? అసలు పోలీసు వ్యవస్థలో ఏం జరుగుతుంది.. ఉన్నత అధికారులు అరాచక శక్తులకు రక్షణ కల్పిస్తారా అని అన్నారు. శ్రీశైలం లో శివ భక్తుల పై లాఠీ ఛార్జీ అత్యంత భాదాకారమని, భక్తుల పై లాఠీ ఛార్జీ....గుండాలకు బందోబస్తు ఇదే రాష్ట్రంలో పోలీసుల తీరు అని ఘాటుగా స్పందించారు .కూటమి ప్రభుత్వం హామీలను తుంగలో తొక్కిందని, ప్రజల ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అన్నారు. పాలన చేతకాక వైఎస్ఆర్సిపి నాయకుల పై కక్ష సాధింపే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సాగుతుందని అన్నారు. కొత్త విధానంలో పాలన నేర్పిస్తున్నారు... 2029 ఎన్నికల తర్వాత రెచ్చగొట్టిన నాయకులు పారిపోతారని, కార్యకర్తలు ఇబ్బంది పడతారని జాగ్రత్త చెప్పారు. గవర్నర్ రాష్ట్ర పరిస్థితి గమనించి రాష్ట్రపతి పాలనకు సిఫార్సు చేయాలని కోరారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా భయపడేది లేదని ప్రజలను పక్షాన పోరాటం చేస్తూనే ఉంటామని అన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రాధాన్యత

**విద్యుత్ ఉద్యోగుల పని ఒత్తిడి తగ్గించేందుకు నూతన నియామకాలు**

**గత ప్రభుత్వం విధ్వంసం చేసిన వ్యవస్థని గాడిలో పెడుతున్నాం- మంత్రి గొట్టిపాటి**



**అమరావతి ఫిబ్రవరి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను ప్రథమ ప్రాధాన్యతతో పరిష్కరిస్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం డైరీ, క్యాలెండర్ ను ఎమ్మెల్యే, పీయుసీ ఛైర్మన్ కూన రవికుమార్ తో కలిపి మంత్రి గొట్టిపాటి సచివాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ., ప్రజల్లో సంతృప్త స్థాయిలు పెరిగేలా విద్యుత్ ఉద్యోగులు విధులు నిర్వహించాలని సూచించారు. అదే విధంగా విద్యుత్ ఉద్యోగులపై ఉన్న పని ఒత్తిడిని తగ్గించేందుకు సీఎం చంద్రబాబు అనుమతితో త్వరలోనే నూతన నియామకాలు చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. మెడికల్ ఇన్సూరెన్స్ లిమిట్ కు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కారం దిశగా చర్యలు చేపడతామని మంత్రి హామీ ఇచ్చారు. అదే విధంగా విద్యుత్ ఉద్యోగులు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చిన డిమాండ్లలో 90 శాతంపైగా పరిష్కరించామని గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ధ్వంసం చేసిన విద్యుత్ వ్యవస్థను గాడిలో పెడుతున్నామని ఆయన పేర్కొన్నారు. ట్రూ అప్ ఛార్జీలను ట్రూ డౌన్ చేసిన రాష్ట్రం కూడా దేశంలో ఆంధ్రప్రదేశ్ ఒక్కటే అన్నారు. ప్రైవేటు సంస్థల నుంచి అధిక ధరలకు విద్యుత్ కొనుగోళ్లను తగ్గించడమే కాకుండా రాష్ట్రంలో ఉన్న వనరులను వినియోగించుకుని రికార్డు స్థాయి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామన్నారు. ఏదేమైనా విద్యుత్ ఉద్యోగులకు అన్ని విషయాల్లోనూ సహాయ, సహకారాలు అందిస్తామని మంత్రి గొట్టిపాటి భరోసా ఇచ్చారు. పీయూసీ ఛైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ., ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశ పెట్టిన విద్యుత్ సంస్కరణలను నేడు దేశంలో అనేక రాష్ట్రాలు అమలు చేస్తున్నాయన్నారు. టీడీపీ అంటేనే బీసీలు అని.., బీసీలు అంటేనే టీడీపీ అని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పోలాకీ శ్రీనివాసరావు మాట్లాడుతూ., ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. పీఆర్సీ, డీఏ, ఇంక్రిమెంట్లతో పాటు విద్యుత్ శాఖలో కారుణ్య నియామకాల విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ కే.అప్పారావు, ఫైనాన్స్ సెక్రటరీ ఎస్.వెంకటరావు, అసోసియేట్ ప్రెసిడెంట్ జీ.రాము, బీసీ సంఘం నేత కేశన శంకర్రావుతో పాటు వివిధ జిల్లాల నుంచి పలువురు ఉద్యోగ సంఘ నేతలు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## బైకుపై మృతదేహం తరలింపు ఘటనపై మంత్రి పార్థసారధి ఆరా.....

**- అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ....**

**అమరావతి, ఫిబ్రవరి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బాపట్ల ఏరియా ఆసుపత్రి నుండి ఒక శవాన్ని బైకుపై తీసుకెళ్లిన ఘటనపై బాపట్ల జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి జిల్లా కలెక్టర్ డాక్టర్.వి.వినోద్ కుమార్ కి ఫోన్ చేసి ఆరా తీశారు. జిల్లాలో అందుబాటులో ఉన్న అంబులెన్సులు, అంబులెన్సుల కొరత, మహాప్రస్థానాలు తదితర అంశాలపై కలెక్టర్ తో చర్చించారు. శవాన్ని బైకుపై తీసుకెళ్లేంత పరిస్థితి ఎందుకు వచ్చింది? అని కలెక్టర్ ను ప్రశ్నించారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ బాపట్ల జిల్లా, కర్లపాలెం మండలం, చింతపాలెం గ్రామానికి చెందిన నక్క నాగేశ్వరరావు మృతదేహాన్ని బైకుపై తీసుకెళ్లిన ఘటనపై తాను ఆరా తీశానని,ఆసుపత్రి సిబ్బందికి చెప్పకుండా సదరు వ్యక్తులు నాగేశ్వరరావు మృతదేహాన్ని తీసుకెళ్లిపోయారని బాపట్ల ఏరియా ఆసుపత్రి సిబ్బంది చెప్పారని కలెక్టర్ బదులిచ్చారు. అప్రమత్తంగా వ్యవహరించాలని పేదవారికి ఏ ఇబ్బంది రాకుండా చూసుకోవాలని ఆదేశించారు.

**మహారాజశ్రీ 2వ అదనపు సివిల్‌జడ్జి**
**(సీనియర్ డివిజన్)కోర్టు, విజయవాడలో**
**I.P.No.69/2025**

Between
R. Pratapa Reddy ......... పిటీషనర్
And
V. Shiva Shankar Rao & 24 other ... రెస్పాండెంట్స్
To
R1 **Vejendla Shiva Shankara Rao**, D.No.39-1-86, Garapati Complex, 1st Floor, Pidiyya Street, Labbipeta, Vijayawada-10
R23 **R.Ashok Reddy**, S/o. Eswara Reddy Flat No.101, Old No.5 Route, Ashok Nagar, Vijayawada-08.
R23 **R.Vineela**, W/o. Ashok Reddy, Flat No.101, Old No.5 Route, Ashok Nagar, Vijayawada-08.

పై నెంబరు దావాలో రెస్పాండెంట్స్ R1, R23, R24 అయిన మీ హాజరు నిమిత్తము కోర్టు వారు ది.**19-02-2026**వ తేదీన ఉదయం **10-30** ని॥లకు వాయిదా వేసి యున్నారు. కావున వాయిదా రోజున మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరు కావలయును. లేనియెడల సదరు దావాను మీ వరోక్షమున తీర్మానించబడును.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

# చింతల్, జీడిమెట్ల పరిధిలో ఆక్రమణల తొలగింపు

**● రంగంలోకి దిగిన మున్సిపల్ అధికారులు**
**● శ్రీ దుర్గా ఎస్టేట్స్, రామకృష్ణ నగర్‌లలో ఆక్రమణల తొలగింపు**
**● నిబంధనలు ఉల్లంఘించిన భవన యజమానులకు నోటీసులు జారీ**
**● జోనల్ కమిషనర్ ఆదేశాలతో ముమ్మరంగా తనిఖీలు**










**కుత్బుల్లాపూర్/చింతల్, ఫిబ్రవరి 11, (వార్తాప్రభ)** :కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు జీడిమెట్ల (సర్కిల్-26) పరిధిలోని పలు కాలనీల్లో మున్సిపల్ అధికారులు బుధవారం ఆక్రమణల తొలగింపు కార్యక్రమం చేపట్టారు. రహదారులను ఆక్రమించి నిర్మించిన కట్టడాలు, షాపుల ముందు పెట్టిన ఆక్రమణలను అధికారులు తొలగించారు.

**నిబంధనల ఉల్లంఘనపై కొరడా**జీడిమెట్ల డిప్యూటీ కమిషనర్ పర్యవేక్షణలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ మరియు టౌన్ ప్లానింగ్ సిబ్బంది శ్రీ దుర్గా ఎస్టేట్స్, రామకృష్ణ నగర్, చెరుకుపల్లి కాలనీ మరియు చింతల్‌లోని జై శంకర్ విగ్రహం పరిసరాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించారు. నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణాలు చేపట్టిన వారికి, రోడ్లను ఆక్రమించిన షాపు యజమానులకు అక్కడికక్కడే నోటీసులు జారీ చేశారు. అనుమతులు లేకుండా అదనపు అంతస్తులు నిర్మించినా, పబ్లిక్ స్థలాలను ఆక్రమించినా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. జోనల్ కమిషనర్ పర్యవేక్షణలో ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, ప్రజలు మున్సిపల్ నిబంధనలకు సహకరించాలని అధికారులు కోరారు.

# మండల సర్వసభ్య సమావేశమునకు ప్రతి ఒక్క అధికారి విధిగా హాజరు కావాల్సిందే

**ఎంపీపీ గద్దల మల్లయ్య**




**విస్సన్నపేట ఫిబ్రవరి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గద్దల మల్లయ్య అధ్యక్షతన శుక్రవారం జరిగే మండల సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు హాజరుకావాలని ఆయన కోరారు. గతంలో విధులకు హాజరుకాని ఎనిమిది శాఖలకు మెమోలు ఇచ్చినట్లుగా విశ్వసనీయ వర్గాల సమాచారం అందుతుంది.

# నాడు - నేడు ఆర్వో ప్లాంట్ ను ప్రారంభించిన గ్రామ సర్పంచ్

**సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు దంపతులు**



**విస్సన్నపేట ఫిబ్రవరి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండల కేంద్రంలో తిరుపతమ్మ తల్లి కాలనీ నందు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నాడు – నేడు పథక కార్యక్రమానికి సంబంధించిన ఆర్ఓ ప్లాంట్ ను గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు దంపతులు ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ అందరి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సురక్షిత త్రాగునీరు విద్యార్థిని విద్యార్థులకు అందించే లక్ష్యంగా ఈ యూనిట్ ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉన్నది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి నాయకులు ఆకుల రాధాకృష్ణ పాల్గొన్నారు. గత మే మాసంలో యూనిట్ తమకు అందించారని రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా ప్లాంట్ ప్రారంభించేందుకు చర్యలు చేపట్టినట్లు స్కూల్ యాజమాన్యం తెలియజేశారు. హెచ్ఎం శ్రీవల్లి ఉపాధ్యాయుడు మురళీకృష్ణ విద్యార్థిని విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు హాజరయ్యారు.

# రైతులకు సకల సౌకర్యాలు డిజిటల్ సేవల దిక్సూచి ఏపీ ఎయిమ్స్ 2.0

**సహాయ వ్యవసాయ సంచాలకురాలు కే శశికళ**



**విస్సన్నపేట ఫిబ్రవరి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రైతులకు వ్యవసాయ రంగంలో సకల సౌకర్యాలు అందించేందుకు దిక్సూచి వంటి ఏపీ ఎయిమ్స్ 2.0 అనే యాప్ ను మన ప్రభుత్వం విడుదల చేసిందని ప్రతి ఒక్క రైతన్న రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వ్యవసాయ శాఖ ఏడి కే శశికళ తెలియజేశారు. ఈ ప్రక్రియ వలన రైతన్నలకు వ్యవసాయ శాఖ అందించే ఎరువులు ధాన్యం కొనుగోలు పంట నష్టం ప్రభుత్వం ద్వారా రైతుకు అంది పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ తదితర ఉపయోగకరమైన విషయాలను పథకాలను ఇంటి వద్ద ఉండే తెలుసుకోవచ్చు అన్నారు. ఏవో టిప్పు సుల్తాన్ మాట్లాడుతూ రైతు సంబంధిత గ్రామంలోని రైతు సేవా కేంద్రం మీసేవ కేంద్రాలకు వెళ్లి ఈ రెండు ఆప్షన్లను మొబైల్ నందు తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఉష మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసులకు కారును బహూకరించిన సీ పోర్ట్స్ లిమిటెడ్




**కాకినాడ ఫిబ్రవరి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కెఎస్పీఎల్ సంస్థ తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లా పోలీసు శాఖకు ఈరోజు ఒక మహీంద్ర బొలెరో నియో ఎన్10 వాహనాన్ని బహూకరించటం జరిగింది. జిల్లా పోలీసు కార్యాలయం ప్రాంగణంలో జిల్లా ఎస్పీ జి .బిందు మాధవ్ కి కెఎస్పీఎల్ ప్రతినిధులు సుమారు రూ.12,00,000లు విలువ చేసే వాహనం అందజేశారు.వాహన తాళాలను స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీ వాహనాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (ఏఆర్) ఎస్. శ్రీనివాసరావు, కాకినాడ ఏఎస్పీ పాటిల్ దేవ్ రాజ్ మనీష్, ఎస్బీ డీఎస్పీ కె.వి.వి. సత్యనారాయణ, డీఎస్పీ (ఏఆర్) వి.జి. శ్రీహరి రావు, పోర్టు ఇన్స్పెక్టర్ పి.సునీల్ కుమార్, ట్రాఫిక్, టూ టౌన్, డీసీఆర్బీ , పీసీఆర్ ఇన్స్పెక్టర్లు,రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్, పోర్టు ఎస్సైలు ఎన్.సతీష్ బాబు, ఎస్.కనకదుర్గ తదితర పోలీసు అధికారులు,కెఎస్పీఎల్ సీఎండీ కె.వి.రావు,సీవో ఎం.మురళీధర్, వైస్ ప్రెసిడెంట్ కెప్టెన్ జోకబ్ సత్యరాజ్,సీఈవో డి. సత్య రాజేష్, మేనేజ్మెంట్ ప్రతినిధి కె. శ్రీనాథ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, కాకినాడ సీ పోర్ట్స్ లిమిటెడ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని, ఇటువంటి సహకారం వల్ల జిల్లా పోలీసు శాఖ కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు.

# నీతి నిజాయతీ, నిబద్ధతతో పనిచేసా

- రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు సూర్యనారాయణ
- ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పాటుపడతా

**విజయవాడ, ఫిబ్రవరి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రభుత్వ ఉద్యోగుల యూనియన్ లలో వివిధ స్థాయిలలో నీతివంతంగా నిబద్ధతతో పనిచేసే అవకాశం లభించిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు కె ఆర్ సూర్యనారాయణ అన్నారు. విజయవాడ విద్యాధరపురంలోని ప్రభుత్వ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు.యూనియన్ లోకి ప్రవేశించి 36 సంవత్సరాలైన సందర్భంగా కేక్ కట్ చేయించి సత్కారించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ 42 సంవత్సరాల తన ఉద్యోగ జీవితంలో 36 సంవత్సరాల పాటు ఉద్యోగుల యూనియన్లలో వివిధ స్థాయిలలో అత్యంత నీతివంతంగా నియమబద్ధంగా పనిచేసే అవకాశం లభించిందని అన్నా రు. ఆ అనుభవంతోనే ఈ సంస్థ ను ప్రారంభించానని భజనతో కాదు బాధ్యతతో – పార్టీలతో కాదు ప్రభుత్వం తో " అనే నినాదంతో పనిచేస్తున్నామని అన్నారు. రాష్ట్రప్రభుత్వమహిళా ఉద్యోగుల సంఘ అధ్యక్షురాలు డాక్టర్ పామర్తి లీలావతి మాట్లాడుతూ నీతి నియమాలతో పనిచేసే నాయకుడుతో కలిసి పనిచేయడంఅదృష్టంగా భావిస్తున్నానని అ న్నారు.ఈ సందర్భంగా అధ్యక్షునికి అభినందనలు తెలుపుతూ తిరుమల తిరుపతి దేవస్థానం క్యాలెండరునుసూర్యనారాయణకు అందచేశారు. ప్రభుత్వ ఉద్యోగుల సంస్థ ప్రధాన కార్యదర్శి రమేష్,




ఎన్. టి. ఆర్.జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరరావు,కూనప రెడ్డి, రామారావు, మహిళా విభాగ కోశాధికారి ఇందిరా దేవి తదితర సభ్యులు పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలియజేశారు. రాష్ట్రంలో సామాన్య ఉద్యోగుల స్థాయి నుండి ఉన్నత ఉద్యోగుల సమస్యలను ఎంతో నిబద్ధతతో పరిష్కరిస్తున్న ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంస్థ అధ్యక్షులు సూర్యనారాయణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని సభ్యులు, అభిమానులు ఆకాంక్షించారు

# కష్టకాలంలో అండగా తోడునిలిచిన స్నేహితులు

**ముదినేపల్లి, ఫిబ్రవరి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**::ముదినేపల్లి మండలం పెదపాలపర్రు గ్రామంలో ఈదర శోభనాద్రి మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988వ సంవత్సరం 10వ తరగతి వరకు కలసి చదివిన తోటి మిత్రుడు కుటుంబ పరిస్థితులు బాగోలేనందున ఆపై ఉన్నత విద్యలు చదవలేక పోయిన బొడ్డపాటి భుజంగ వెంకట నరసింహారావు పేదరికంతో జీవిస్తూన్నాడని, తన తోటి ఆప్తమిత్రుడి తండ్రి వెంకట్రావు అనారోగ్యం సమస్యతో గత కొన్ని సంవత్సరాలుగా భాదపడుతూ మరణించిన వార్త తెలిసి బ్రాహ్మణ కులము నకు చెందిన తమతోటి స్నేహితుడు భుజంగ వెంకట నరసింహారావుకి అండగా నిలిచి సంప్రదాయ బద్ధంగా శాస్త్రోక్తంగా దహన సంస్కారాలు,దశదిన కార్యక్రమాలు ఏదావిధిగా చేఇంచాలని మిత్రులందరూ ఒక్కటై అండగా నిలబడి 75,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి ధైర్యాన్ని నింపిన తోటి పూర్వపు విద్యార్థిని,విద్యార్థులు అండగా నిలబడి కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించటానికి అండగా తోటి మిత్రులు పెద్దరికంగా నిలబడిందుకు నేటి సమాజానికి, స్నేహానికి, ఆదర్శంగా,నిలువెత్తు నిదర్శనంగా



నిలబడినందుకు, స్నేహానికి కులం,మతం,లేదని నిరూపించారని పెదపాలపర్రు గ్రామస్తులు ప్రశంసల వర్షం కురిపిస్తూ, అభినందిస్తున్నారు.

# కలాం ఫౌండేషన్ న్యూఢిల్లీ వారి వైజ్ఞానిక సేవలు ఆంధ్ర ప్రదేశ్ లో ప్రారంభం

**విజయవాడ ఫిబ్రవరి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**డెమొక్రటిక్ పి ఆర్ టి యు ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘంతో కలసి పని చేసే విధంగా కలాం ఫౌండేషన్ న్యూ ఢిల్లీ వారు అధికారిక ఒప్పందం తో జాతీయ స్థాయి లో విద్యా వైజ్ఞానిక పరిశోధనా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న కలాం ఫౌండేషన్ న్యూఢిల్లీ వారి సేవల ను డెమొక్రటిక్ పి ఆర్ టి యు ద్వారా ఆంధ్రప్రదేశ్ లో ప్రారంభించటం ఆ మేరకు అధికారిక ఒప్పందం జరగడం అభినందనీయమని డి. దేవానంద రెడ్డి సెక్రటరీ కె జి బి వి ఆంధ్ర ప్రదేశ్ అన్నారు.ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ పి ఆర్ టి యు మాతృ సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఈరోజు డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యాలయం విజయవాడలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం నకు లముఖ్య అతిధిగా విచ్చేసిన డి. దేవానంద రెడ్డి మాట్లాడుతూ కలాం ఫౌండేషన్ న్యూ ఢిల్లీ వారి సౌజన్యంతో డి .పి.ఆర్టి.యు, ఆధ్వర్యంలో యంగ్ సైంటిస్ట్ అవార్డులు ఏర్పాటు చేయడం విద్యార్థుల లో పరిశోధన రంగం పట్ల ఆసక్తి ని పెంచటం మంచి పరిణామం అన్నారు డెమొక్రటిక్ పి ఆర్ టి యు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి శ్రీను ని కలాం ఫౌండేషన్ న్యూఢిల్లీ జాతీయ కమిటీ కలాం రీసెర్చ్ ఫోరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ గా నియమిస్తూ జారీ చేసిన ఉత్తర్వులు అధికారిక ఒప్పంద పత్రాన్ని దేవానంద రెడ్డి డెమొక్రటిక్ పి ఆర్ టి యు రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి. పి వెంకటేశ్వరరావు లు డి శ్రీనుకు అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ డి శ్రీను మాట్లాడుతూ ఈ ఒప్పందం మేరకు మన విద్యార్థులు ఉపాధ్యాయులు జాతీయ స్థాయి వైజ్ఞానిక కార్యక్రమంలో పాల్గొనే అవకాశాలు ఉన్నాయని మన విద్యార్థులను




రేపటి శాస్త్రవేత్తలు గా తీర్చి దిద్దే లక్ష్యం తో పనిచేస్తా మన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణ గుంటూరు జిల్లా లలో రాష్ట్ర జాతీయ స్థాయి లలో వివిధ వైజ్ఞానిక ప్రదర్శన లో రాణిం చిన 68 మంది విద్యార్థులకు 34 మంది గైడ్ టీచర్లకు కలాం ఫౌండేషన్ సౌజన్యం తో కలాం యంగ్ సైంటిస్ట్ అవార్డులు అందజేయబడ్డాయి.రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి వెంకటేశ్వరరావుఈ కార్యక్రమ ప్రారంభం లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.డెమొక్రటిక్ పి ఆర్ టి యు నాయకులు. జీవీఎస్ పెరుమాళ్ళు, నున్న రాంబాబు జ్ఞానేశ్వర్ రావ్ పి నాగరాజు సేవాదళ్ శ్రీనివాస్.,కోట సుందర్ రావు ఈ వెంకట్ రెడ్డి కుమార్ రాజా వివిధ మండలాల. బాధ్యులు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

# నేడు వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో వేయరాదు

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నేడు ఫిబ్రవరి 12వ తేదీన అనగా గురువారం దేశవ్యాప్తంగా పారిశుద్ధ్య కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నందున విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని ప్రజలు తమ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో వేయరాదని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 12న కార్మికుల సమ్మె ఉన్నందున నగరంలోని కంపాక్టర్ బిన్స్ లోని వ్యర్థాలను ముందు రోజు తొలగించేటట్టు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నగర పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులు గురువారం సమ్మెలో పాల్గొనే అవకాశాలు ఉన్నందున, విధులకు హాజరు కానీ పక్షంలో, ప్రజలు ఆరోజు వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో పడవేయరాదని, మరుచటి రోజు అనగా ఫిబ్రవరి 13 శుక్రవారం తమ వద్దకు వచ్చే పారిశుద్ధ్య కార్మికులు క్లాప్ వాహనాల ద్వారా వ్యర్థాలను సేకరిస్తారని కమిషనర్ నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఏపీయుడబ్ల్యూజే నేత రాజశేఖర్ నేతృత్వంలో పాత్రికేయులు విహారయాత్ర





**హనుమాన్ జంక్షన్, ఫిబ్రవరి 11(వార్తాప్రభ)**అనునిత్యం విధి నిర్వహణలో క్షణం తీరిక లేకుండా గడిపే పాత్రికేయులు తమ విధులకు ఒక రోజు సెలవు పెట్టి విహారయాత్రకు వెళ్లారు. ఏపీయుడబ్ల్యూజే కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు అట్లూరు రాజశేఖర్ నేతృత్వంలో గన్నవరం నియోజకవర్గం లోని పాత్రికేయ బృందం ప్రత్యేక వాహనంలో విహారయాత్రకు వెళ్లారు. గన్నవరం నుంచి అంతర్వేది వెళ్లిన వీరు అక్కడ నరసింహ స్వామిని దర్శించుకుని స్వామివారికి పూజలు చేసారు. అంతర్వేది సముద్ర తీరంలో సముద్ర స్నానాలు చేసి సముద్రజలాల్లో సేద తీరారు. బీచ్ లో ఉల్లాసంగా గడిపారు. పడవలో సాగర సంగం వద్దకు వెళ్లి గోదావరినది బంగాళాఖాతంలో కలిసే ప్రాంతాన్ని తిలకించారు. తిరుగు ప్రయాణంలో పంచారామ క్షేత్రాలైన పాలకొల్లు, భీమవరంలోని శైవ ఆలయాల్లో స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు. భీమవరం మావుళ్ళమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు ధనియాల అప్పారావు, సీనియర్ నాయకులు కోడూరు రామకృష్ణ, మలిశెట్టి సుబ్రహ్మణ్యం, యూనియన్ సభ్యులు అక్కినేని శ్రీనివాస ఫణీంద్ర, నల్లగంచు రామకృష్ణ, ఎల్ వి ఎస్ రమేష్ బాబు, వడ్డి సురేష్, ధరావత్ హరికృష్ణ, రెడ్డి రఘుబాబు, మాతంగి కిషోర్, దాసరి చెంచు కృష్ణ, జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు బజార్ ఆరోపణలపై విచారణ : యార్లగడ్డ



**గన్నవరం, ఫిబ్రవరి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గన్నవరం రైతు బజార్ లో అవినీతి జరుగుతుందంటూ వచ్చిన ఆరోపణలపై తక్షణమే విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశించారు. గన్నవరం రైతు బజార్ లో దుకాణాల కేటాయింపులో అవినీతికి పాల్పడుతున్నట్లు, టమాట, దుంపల విక్రయాలు ఓ వ్యక్తి కనుసన్నల్లో జరుగుతున్నట్లు కొన్ని చానళ్లలో కథనం ప్రసారమైంది. సదరు ఛానల్ లో వచ్చిన కథనాలకు స్పందించిన ఎమ్మెల్యే యార్లగడ్డ రైతు బజార్ లో జరుగుతున్న కార్యకలాపాలపై ఆరా తీశారు. దుంపల విక్రయాల్లో అక్రమాలు జరుగుతున్నాయా లేదా అని అధికారులు, రైతులను అడిగి తెలుసుకున్నారు. సదరు ఛానల్లో వచ్చిన ఆరోపణలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిజాలను నిగ్గు తేల్చాలని, అక్రమాలున్నట్లు తేలితే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కృష్ణాజిల్లా మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులను ఆదేశించారు. రైతులు, వినియోగదారుల శ్రేయస్సు కోసం ఏర్పాటుచేసిన రైతు బజార్లలో అక్రమాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. గన్నవరం నియోజకవర్గంలో అవినీతి, అక్రమాలకు చోటు లేదని, అక్రమాలను ఎట్టి పరిస్థితులను సహించేది లేదని యార్లగడ్డ హెచ్చరించారు. గన్నవరం రైతు బజార్ నిర్వహణలో ఏవైనా లోటుపాట్లు ఉంటే పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసి పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

# కరాటేలో కెబిఎన్ కళాశాల విద్యార్థులకు పతకాలు



**విజయవాడ పశ్చిమ, ఫిబ్రవరి 11:(వార్తా ప్రభ ప్రతినిధి)**జపాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన తాడేపల్లిలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో తమ కళాశాలలో శిక్షణ పొందిన విద్యార్థులు 'కటా', 'కుమితే' విభాగాల్లో పతకాలు సాధించినట్లు కె.బి.ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి చెప్పారు. బుధవారం కళాశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ బాలికల 'కటా' విభాగంలో బి.కృతఘ్ను ప్రథమ, అయేషా కౌశర్, జి.ధర్మిక తృతీయ స్థానాలు సాధించినట్లు చెప్పారు. బాలుర 'కటా' విభాగంలో సిహెచ్. సాయి స్మరణ్ ప్రథమ, బి.రక్షణ్, ఎన్.ఉమేష్ చంద్ర ద్వితీయ, కె.తనీష్ సాయి తేజ, డి.కష్వంత్ తృతీయ స్థానాలు పొందినట్లు చెప్పారు. కరాటే శిక్షకురాలు జి.వరలక్ష్మి మాట్లాడుతూ బాలిక 'కుమితే' విభాగంలో బి.కృతఘ్ను, జి.దర్శిక తృతీయ స్థానాలు పొందగా, బాలుర 'కుమితే' విభాగంలో సిహెచ్.సాయిస్మరణ్ ద్వితీయ, బి.రక్షణ్, ఎన్. ఉమేష్ చంద్ర, కె.తనీష్ సాయి తృతీయ స్థానాలు పొందినట్లు చెప్పారు. వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు,. పి.ఎల్.రమేష్ విజేతలను అభినందించారు.

## ఇగ్నో బి.ఎడ్, బి.ఎస్.సి నర్సింగ్, రిహాబిలిటేషన్ సైకాలజీ కోర్సుల ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) నిర్వహించే బి.ఎడ్,, బి.ఎస్. సి. నర్సింగ్ కోర్సులకు జనవరి 2026 సెషన్ కు మరియు రిహాబిలిటేషన్ కౌన్సెల్ అఫ్ ఇండియా గుర్తింపు పొందిన పి.జి. డిప్లొమా ఇన్ రిహాబిలిటేషన్ సైకాలజీ (పి.జి.డి.ఆర్,పి.సి.) కోర్సు జులై 2026 సెషన్ కు నిర్వహించే ప్రవేశ పరీక్షకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇగ్నో ప్రాంతీయ కేంద్రం రీజినల్ డైరెక్టర్ డాక్టర్ కె. సుమలత బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. అలాగే విజయవాడ ప్రాంతీయ కేంద్రం పరిధిలో విజయవాడలో మాత్రమే ఈ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి బి.ఎడ్, ప్రవేశ పరీక్షకు 27 ఫిబ్రవరి 2026 ఆఖరు తేదీ కాగా అలాగే బి.ఎస్.సి నర్సింగ్ మరియు పి.జి. డిప్లొమా ఇన్ రిహాబిలిటేషన్ సైకాలజీ కోర్సుల ప్రవేశ పరీక్షకు 05 మార్చ్ 2026 ఆఖరు తేదీ గా యూనివర్సిటీ నిర్ణయించిందని, అర్హతగల అభ్యర్థులు ఇగ్నో వెబ్ సైట్ ను సందర్శించి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలని కోరారు.ఇతర వివరాలకు కొత్తపేట హిందూ హైస్కూల్ ప్రాంగణంలో గల ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని గాని లేదా దగ్గరలోని ఇగ్నో అధ్యయన కేంద్రాన్ని గాని లేదా 0866-2565253 ఫోన్ నెంబర్ ద్వార సంప్రదించాలన్నారు.

# బాధితునికి వైసిపి నేత కుంచే రమణారావు ఆర్థిక సాయం.



**అమలాపురం ఫిబ్రవరి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బండారులంక పంచాయితీ అంబేద్కర్ నగర్ కు చెందిన పులుసు గంటి రాజు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటి వద్ద కోలుకుంటున్నారు. విషయం తెలుసుకున్న అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు బాధితుడు రాజు వైద్యం నిమిత్తం రూ.15 వేలు ఆర్థిక సాయం అందించారు.ఈ ఆర్థిక సహాయాన్ని మంగళవారం గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయంలో ఫౌండేషన్ సభ్యులు అందజేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సాయం అందించిన రమణారావు కు బాధితుడు రాజు అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో భీమనపల్లి సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్, ఈదరపల్లి మాజీ సర్పంచ్ నక్కా సంపత్ కుమార్,వైసిపి నాయకులు వేగిరాజు సాయిరాజు,మాజీ సొసైటీ చైర్మన్ తోట శ్రీను,పినిపే జయరాజ్, నేలపూడి సుగంధ కుమార్,కంచర్ల జాన్సన్,పందిరి సుబ్బరాజు, నేరేడుమిల్లి శ్రీనివాసరావు,గ్రామ పెద్దలు పులుసుగంటి నితిన్ కుమార్, బుద్ధసాగర్,జయ శేఖర్,గుడ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలు దృష్టిలో పెట్టుకుని ప్రణాళిక బద్ధంగా మౌలిక వసతులు కల్పిస్తా-కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 11 (వార్తాప్రభ): శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖజాగూడలో గల మాల సంఘం స్మశాన వాటికను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా స్మశాన వాటికలో నెలకొన్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ,స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.స్మశాన వాటికలో సీసీ రోడ్డు,ప్రహరీ గోడ,బోర్‌వెల్ రిపేర్,స్నానపు గదుల ఏర్పాటు,బర్నింగ్ పాయింట్ నిర్మాణం,సరిపడా లైటింగ్,మెయిన్ గేట్ నిర్మాణం వంటి మౌలిక వసతులు అత్యవసరమని స్థానికులు వివరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ, “వైకుంఠ ధామం ప్రతి మనిషి జీవితంలో గౌరవప్రదమైన చివరి మజిలీ. అలాంటి పవిత్ర స్థలంలో మౌలిక వసతుల కొరత ఉండకూడదు. అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడం మా బాధ్యత” అని తెలిపారు.స్మశాన వాటిక అభివృద్ధి కోసం స్నానపు గదుల నిర్మాణం,బోర్‌వెల్ మరమ్మతులు ,సీసీ రోడ్డు,ప్రహరీ గోడ,బర్నింగ్ పాయింట్ ఏర్పాటు,లైటింగ్,మెయిన్ గేట్ నిర్మాణం,బెంచీలు ఏర్పాటు,పిచ్చి చెట్లు తొలగింపు, శుభ్రత పనులకు తక్షణమే నిధులు కేటాయించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గచ్చిబౌలి డివిజన్‌లోని అన్ని స్మశాన వాటికల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని,ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని దశలవారీగా మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ నిఖిల్, సీనియర్ నాయకులు ఈశ్వరయ్య,కిషోర్,అరుణ్ గౌడ్, సుమన్,వర్క్ ఇన్స్పెక్టర్ బిక్షపతి, స్థానిక నాయకులు,కార్యకర్తలు,కాలనీ వాసులు పాల్గొన్నారు.



## హెల్మెట్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన సిఐ రామకృష్ణ

**“వేగం వద్దు- ప్రాణం ముద్దు” అవగాహన కల్పించిన ఎస్ఐ వెంకట కుమార్.**



**కైకలూరు, ఫిబ్రవరి 11 (వార్తా ప్రభ)**ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కైకలూరు టౌన్ సిఐ రామకృష్ణ ఆధ్వర్యంలో, టౌన్ ఎస్ఐ వెంకట కుమార్ మరియు పోలీసు సిబ్బంది కలిసి కైకలూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో హెల్మెట్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ వాహన తనిఖీల్లో హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారిపై జరిమానాలు విధించకుండా, వారికి తక్షణమే హెల్మెట్ కొనుగోలు చేయించి రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. శిక్షల కన్నా భద్రత ముఖ్యమని స్పష్టం చేస్తూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అలాగే మైనర్లు వాహనాలు నడుపుతున్న ఘటనలను గుర్తించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. భవిష్యత్తులో మళ్లీ మైనర్లు మోటార్ సైకిళ్లు నడిపితే, వారితో పాటు వారి తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ రామకృష్ణ హెచ్చరించారు. ఈ సందర్భంగా సిఐ రామకృష్ణ మాట్లాడుతూ, రహదారి ప్రమాదాల్లో ముఖ్యంగా యువతే ప్రాణాలు కోల్పోతున్నారని, వేగానికి లోనవకుండా భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. “వేగం వద్దు -- ప్రాణం ముద్దు” అనే సందేశాన్ని ప్రజలకు తెలియజేస్తూ పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పోలీసుల చాకచక్యం: తప్పిపోయిన అక్కాచెల్లెళ్ల ఆచూకీ లభ్యం!

***తండ్రి మందలించాడని ఇల్లు వదిలిన యువతులు.. విజయవాడ సమీపంలో గుర్తింపు. జీడిమెట్ల ఇన్ స్పెక్టర్ మల్లేశ్ బృందం మెరుపు వేగం.. తల్లిదండ్రుల కన్నీటి పర్యంతం.***



**జీడిమెట్ల, ఫిబ్రవరి 11, (వార్తాప్రభ)** : క్షణికావేశంలో ఇల్లు వదిలి వెళ్ళిన ఇద్దరు ఆడపిల్లల కథ సుఖాంతమైంది. జీడిమెట్ల పోలీసులు అత్యంత వేగంగా స్పందించి, గంటల వ్యవధిలోనే వారిని గుర్తించి తల్లిదండ్రుల వద్దకు చేర్చారు.

**అసలేం జరిగింది?** జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. కుటుంబంలో తండ్రి మందలించారనే చిన్న కారణంతో అక్కాచెల్లెళ్లు (21 ఏళ్లు, 14 ఏళ్లు) తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఒంటిగంట సమయంలో ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయారు. పిల్లలు కనిపించకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు వెంటనే జీడిమెట్ల పోలీసులను ఆశ్రయించారు.

**సాంకేతిక పరిజ్ఞానంతో గాలింపు** ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తును ముమ్మరం చేశారు. సాంకేతిక ఆధారాలను (సెల్ టవర్ లొకేషన్) విశ్లేషించిన పోలీసులు, వారు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు విజయవాడ సమీపంలో వారి ఆచూకీని కనిపెట్టారు. అక్కడి స్థానిక పోలీసుల సాయంతో వారిని అదుపులోకి తీసుకుని, క్షేమంగా హైదరాబాద్ తీసుకువచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. పిల్లలను మృత్యువు నోట పడకుండా, అసాంఘిక శక్తుల చేతికి చిక్కకుండా కాపాడిన పోలీసులకు తల్లిదండ్రులు చేతులు జోడించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సకాలంలో స్పందించిన పోలీసు బృందాన్ని ఉన్నతాధికారులు అభినందించారు.

## మండలి వెంకటకృష్ణారావు కు నివాళులర్పించిన తలసిల స్వర్ణలత

**కోడూరు, ఫిబ్రవరి 11 (వార్తా ప్రభ)** కోడూరు ప్రధాన సెంటర్లో నిర్విరామంగా కొనసాగుతున్న మండలి వెంకటకృష్ణారావు శత జయంతి వేడుకలలో భాగంగా బుధవారం కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత ముఖ్య అతిథిగా పాల్గొని మండలి వెంకటకృష్ణారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివిసీమ ప్రాంతంలోనే కాకా రాష్ట్రవ్యాప్తంగా పేరుగాంచిన గొప్ప ప్రజా నాయకుడు మండలి వెంకటకృష్ణారావు అని తొలిసారిగా ఢిల్లీ నుంచి నాయకులను మన ప్రాంతానికి తీసుకువచ్చి ఏకైక నాయకుడు మండలి వెంకటకృష్ణారావు అని అన్నారు. తెలుగు భాషను ప్రపంచానికి పరిచయం చేయడానికి మొట్టమొదట ప్రపంచ తెలుగు మహాసభలను ప్రారంభించిన నాయకుడు మండలి వెంకటకృష్ణారావు అని దివిసీమ ఉప్పెన సమయంలో దాతలను, స్వచ్ఛంద సంస్థలను, పలు కార్పొరేట్ సంస్థలను తీసుకొచ్చిగ్రామ గ్రామానికి తిరిగి ముమ్మరంగా సహాయక కార్యక్రమాలు చేపట్టి ప్రజలను ఆదుకున్నరు అని కోడూరు, ఉల్లిపాలెం, పాలకాయతిప్ప అఔట్ ఫాల్స్ స్లూయిస్ వారి ఆధ్వర్యంలోని నిర్మాణాలు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో నాగాయలంక మండలం జనసేన పార్టీ నాయకులు బండ్రెడ్డి హరి, పిఎసిఎస్ చైర్మన్లు, కోడూరు మండలం జనసేన, తెలుగుదేశం పార్టీలా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆమనగల్--కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికల్లో కష్టించిన వారందరికీ ఎమ్మెల్యే అభినందనలు.



**ఎల్బీనగర్/వార్తప్రభ (ఫిబ్రవరి 11):** ఆమనగల్ మరియు కల్వకుర్తి పట్టణాల్లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డుల్లో శ్రమించిన కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీలు, ముఖ్య నాయకులు,పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులకు కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయానికి గత పది రోజులుగా అహర్నిశలు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## చంపాపేటలో నాల విస్తరణ పనుల పరిశీలన....

### వరద సమస్యలకు త్వరలో శాశ్వత పరిష్కారం: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.

**ఎల్బీనగర్/ వార్తప్రభ (ఫిబ్రవరి 11):** చంపాపేట డివిజన్ ఉదయ్ నగర్ కాలనీలో కొనసాగుతున్న నాల విస్తరణ పనులను ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పరిశీలించారు. యువనేత గండికోట శ్రీనాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలు కాలనీల వాసులు పాల్గొన్నారు. పనులు సకాలంలో పూర్తైతే డ్రైనేజ్, వరదనీటి సమస్యలకు పూర్తిస్థాయి ఉపశమనం లభిస్తుందని కాలనీవాసులు తెలిపారు. మిగిలిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. నాల విస్తరణలో భాగంగా అవసరమైన స్థలం విషయంలో అధికారులతో కలిసి చర్చించి, కాంపౌండ్ వాల్‌ను పునర్నిర్మిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అధికారులు నియమావళి ప్రకారం పనులు పూర్తి చేసి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు.



## వన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద ట్రాఫిక్ అవగాహన సదస్సు



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ డివిజన్ డివిజన్‌పరిధిలోని వన్ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ వద్ద బుధవారం సాయంత్రం ట్రాఫిక్ నియంత్రణ అవగాహన సదస్సు నిర్వహించారు. ట్రాఫిక్ అంబాసిడర్ గా ఉన్న వివిధ రకాలైన దుకాణదారులు, ఆటో డ్రైవర్లు, వ్యాపారస్తులు, సాధారణ ప్రజలు వారిని పోలీస్ స్టేషన్ నందు మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్ లో వన్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ....ఎక్కడైనా ట్రాఫిక్ జామ్ ఐతే వెంటనే తమకు తెలియపరచాలని, అలాగే ట్రాఫిక్ అంబాసిడర్ గ్రూపులో లో ఫోటోలు తీసి అప్లోడ్ చేయాలని, లేదా తనకు గాని, తమ ఎస్ఐలకి గాని పర్సనల్ గా ఫొటోస్ తీసి పెట్టవచ్చని, ఆయా సెంటర్లో ఎవరి వల్ల అయితే ట్రాఫిక్ అంతరాయం సంభవిస్తుందో గమనించి తమకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా ట్రాఫిక్ నియంత్రణ చేయడానికి, సాధారణ ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా చేసే కార్యక్రమంలో మీ యొక్క భాగస్వామ్యం ఎంతైనా ఉందని తెలిపారు. ఇంకా మెరుగైన ట్రాఫిక్ నియంత్రణ ఇవ్వడానికి సదరు ట్రాఫిక్ అంబాసిడర్లు తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వన్ ట్రాఫిక్ ఆర్ ఎస్ ఐ శ్రీధర్ , ఎస్సై ఓంకార్ , మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రాబోవు ఎన్నికలలో ఫిరాయింపు నాయకులను చిత్తుగా ఓడించండి.

**ప్రజలకు బిఆర్ఎస్ శ్రేణుల పిలుపు**



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 11 (వార్తాప్రభ):** చందానగర్‌లో అంబేద్కర్ విగ్రహం సాక్షిగా శేరిలింగంపల్లి బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఫిరాయింపు కార్పొరేటర్లపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పార్టీ టికెట్‌పై గెలిచి అధికారం మారగానే కాంగ్రెస్‌లో చేరడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆరోపించారు. 10వ షెడ్యూల్‌ను తుంగలో తొక్కిపదవులకు రాజీనామా చేయకుండా పార్టీ మారడం ప్రజలకు, పార్టీకి వెన్నుపోటేనని విమర్శించారు. “నాడు కారులో షికారు..నేడు చేతిలో చేయి” అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రజా కోర్టులో శిక్ష తప్పదని హెచ్చరించారు.

### నేడు సరూర్ నగర్ డివిజన్ లో విద్యుత్ ఉండని ప్రాంతాలు.

**ఎల్బీనగర్/వార్తప్రభ (ఫిబ్రవరి 11):** టీజీఎస్‌పీడీసీఎల్ సరూర్‌నగర్ డివిజన్ పరిధిలో 11కేవీ లైన్ మెయింటెనెన్స్ పనుల కారణంగా ఈరోజు ఎల్బీనగర్ జోన్‌లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారని డి.ఈ ఫరహత్ అలీ తెలిపారు.. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విడతల వారీగా శివాలయం, ఆల్ ఇండియా రేడియో, హైకోర్టు కాలనీ, హనుమాన్ నగర్, సాయి నగర్, హుడా సాయి నగర్ ఫీడర్ల పరిధిలోని కాలనీలో విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు సహకరించాలని డి.ఈ విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా పండిట్ దీన్ దయాల్ వర్ధంతి



**కంకిపాడు, ఫిబ్రవరి 12 ( వార్తా ప్రభ ప్రతినిధి)** మండల కేంద్రమైన కంకిపాడు లోని బిజెపి కార్యాలయంలో బిజెపి నాయకులు నాయకులుపండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. దీన్ దయ్యాల ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గారు రాష్ట్ర స్వయంసేవక్ సంఘ్ లో ప్రచారక్‌గా సేవలు అందించారు. భారతీయ జనసంఘ్ స్థాపక నాయకుల్లో ఒకరిగా ఎదిగారు. 1967లో జనసంఘ్ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. పండిట్ గారి గొప్ప ఆలోచన “ఏకాత్మ మానవతా వాదం”. ఈ సిద్ధాంతం ప్రకారం వ్యక్తి, సమాజం, దేశం -- ఇవన్నీ సమన్వయంతో అభివృద్ధి చెందాలి. ఆర్థికాభివృద్ధి కేవలం సంపదకే పరిమితం కాకుండా ధర్మం, నైతిక విలువలు, సంస్కృతి ఆధారంగా ఉండాలి అని ఆయన ఆకాంక్షించేవారు. ఆయన జీవితం చాలా సరళమైనది. కానీ ఆలోచనలు అత్యున్నతమైనవి. మనమందరం ఆయన చూపిన మార్గంలో నడిచి, దేశ అభివృద్ధికి కృషి చేద్దాం పిలుపునిచ్చారు. కంకిపాడు మండల అధ్యక్షులు గుళ్లపూడి శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో కో.కన్వీనర్ దీవి.రోహిణి కుమార్, ప్రధాన కార్యదర్శులు కంకిపాటి సురేష్ బాబు, గుడిపాటి హరికృష్ణ, ఉపాధ్యక్షులు చెక్క కరుణ కుమార్, మహిళా మండలి అధ్యక్షురాలు పరిసే స్వప్న, దాకమూరి శివ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు చట్టాలపై కూడా అవగాహన పెంచుకోవాలి.

**గురుకుల పాఠశాల బాలికలకు ఎస్ఐ దుర్గాంజనేయులు సూచన.**



**చల్లపల్లి: అవనిగడ్డ: ఫిబ్రవరి 11(వార్తాప్రభ ప్రతినిధి)** బాలికలు విద్యతోపాటు వారి కోసం ఏర్పాటుచేసిన చట్టాలపై కూడా అవగాహన పెంచుకోవాలని చల్లపల్లి ఎస్ఐ దంపనపూడి దుర్గాంజనేయులు విద్యార్థినులకు సూచించారు. స్థానిక నారాయణరావునగర్ లోని అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థినులకు పోక్సో చటంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ దుర్గాంజనేయులు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ మంచి, చెడు స్పర్శలపై కూడా అవగాహన పెంచుకోవాలని వివరించారు. ఏదైనా ఆపద సందర్భాలు ఎదురైతే వెంటనే. టోల్ ఫ్రీ నెంబర్లు 100, 112లకు డయల్ చేయాలని వివరించారు. అలాగే మొబైల్ ఫోన్ కలిగిన ప్రతి ఒక్కరూ రక్షణ కోసం శక్తియాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉమెన్ పిసి నాంచారమ్మ, పాఠశాల ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీ మల్లేశ్వరస్వామి దేవస్థానానికి చైర్మన్‌గా గుడివాడ గణేష్ నియామకం.

## ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు,ఆలయ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా గుడివాడ గణేష్.



**మండవల్లి, ఫిబ్రవరి 11 (వార్తా ప్రభ)** మండవల్లి శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి దేవస్థాన అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా మండవల్లికి చెందిన గుడివాడ విజయ గణేష్ కుమార్‌ను నియమిస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. చైర్మన్‌తో పాటు మరో ఎనిమిది మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన, వార్షిక ఉత్సవాల సమర్థవంతమైన నిర్వహణ, పరిపాలనా వ్యవహారాల పర్యవేక్షణ వంటి అంశాల్లో కమిటీ కీలక పాత్ర పోషించనుంది. ఈ సందర్భంగా గుడివాడ గణేష్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు ఎమ్మెల్యే డా. కామినేని శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కూటమి నాయకులు చాపరాల దుర్గ ప్రసాద్, సజ్జా సురేష్ బాబు, నియోజకవర్గ మరియు మండవల్లి మండల కూటమి నాయకులు, మండవల్లి గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వారి సహకారంతో శ్రీ మల్లేశ్వరస్వామి ఆలయాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు కట్టుబడి పనిచేస్తానని ఆయన తెలిపారు. భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడమే తన లక్ష్యమని, పారదర్శకంగా సేవలు అందించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## హయత్ నగర్ లో 5 ఏళ్ల సేవలకు కళ్లెం నవజీవన్ రెడ్డికి పద్మావతి కాలనీ ఘన సన్మానం..



**ఎల్బీనగర్/ వార్తప్రభ ( ఫిబ్రవరి 11):** హయత్‌నగర్ డివిజన్‌లో కార్పొరేటర్‌గా ఐదేళ్లు విజయవంతంగా పూర్తి చేసుకున్న కళ్లెం నవజీవన్ రెడ్డిని పద్మావతి కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజ్, మౌలిక వసతుల అభివృద్ధి మరియు ప్రజా సమస్యల పరిష్కారంలో చేసిన కృషికి కృతజ్ఞతగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ.., ప్రజల ప్రేమాభిమానాలు తనకు మరింత సేవ చేయాలనే ఉత్సాహాన్ని ఇస్తాయని, భవిష్యత్తులో కూడా కాలనీ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్‌తో పాటు కాలనీ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## అబ్దుల్లాపూర్ మెట్టులో 225 మందికి కళ్యాణలక్ష్మి

**-షాదీ ముబారక్ చెక్కులు.**



**ఎల్బీనగర్/వార్తప్రభ ( ఫిబ్రవరి 11) :** ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఈరోజు (గురువారం) ఉదయం 10:30 గంటలకు అబ్దుల్లా పూర్ మెట్టు శివ గార్డెన్స్‌లో మండలానికి చెందిన 225 మంది లబ్ధిదారులకు సుమారు రూ.2, 25,26, 100 విలువైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ అధికారులు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రింట్ ఢ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరుకావాలని ఎమ్మెల్యే పీఏ వై. శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం.

**బాలాజీ నగర్ విద్యుత్ ఏఈ సాంబశివరావు.**



**జవహర్ నగర్, ఫిబ్రవరి 11: (వార్తా ప్రభ)**11 కెవి బాలాజీ నగర్ సబ్ స్టేషన్ పరిధి లోని ఏడు ఫీడర్ల పరిధిలో చెట్ల కొమ్మలను కత్తిరించడం, విద్యుత్ లైన్ల మెయింటెనెన్స్ పనుల కారణంగా గురువారం ఈ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని బాలాజీ నగర్ విద్యుత్ ఏఈ సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభావిత ప్రాంతాలు చెన్నాపురం, లక్ష్మీనరసింహ కాలనీ, శివనగర్, ఆదర్శనగర్, వికలాంగుల కాలనీ, సింగల్ బెడ్ రూమ్, డబుల్ బెడ్ రూములు, ముత్తుస్వామి కాలనీ, బీరప్ప గడ్డ, భగత్ సింగ్ కాలనీ, గబ్బిలాలపేట ,శాంతినగర్, రాజీవ్ నగర్, మోహన్ రావు కాలనీ, వి కే ఎంక్లేవ్, ఎక్స్ సర్వీస్మెన్ కాలనీ, అయ్యప్ప కాలనీ ,సిటిజన్ కాలనీ, ఆనంద నగర్, సాయిబాబా టెంపుల్ రోడ్, వెంకటేశ్వర కాలనీ, బాలాజీ నగర్ మెయిన్ రోడ్డు, మార్వాడి గల్లి, మహంకాళి కాలనీ, సుక్కమ కుంట, సుభద్రయ్య కాలనీ, తదితర ప్రాంతాలలో ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని వినియోగదారులు సహకరించాలని బాలాజీ నగర్ విద్యుత్ ఏఈ సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## అన్నదానం కు 15 వేల ఒక రూపాయి విరాళం



**పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 11( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయం లోని అర్చకులు మణిమాల వసంతరావు, మర్రిబోయిన వెంకట ప్రసాద్ లు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి నిత్య అన్నదాన పథకములకు 15,001/- విరాళముగా ఆలయ ఇన్స్పెక్టర్ పి యల్ నవీన్ కుమార్ కు బుధవారం అందజేశారు. వారికి ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేశారు...

## రోగులను ఆదుకోవడంలో ఎంతో ఆనందం

**- మచిలీపట్నం మానవతా కార్యదర్శి హసీంబేగ్**



**మచిలీపట్నం ఫిబ్రవరి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మానవతా దృక్పథంతో రోగులను పేద విద్యార్థులను ఆదుకోవడంలో ఎంతో ఆనందం ఉంటుందని మచిలీపట్నం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ డా. హసీంబేగ్ అన్నారు. ఇంగ్లీషుపాలెం లో హసీంబేగ్ కార్యాలయంలో బుధవారం బైపాస్ హార్ట్ సర్జరీ చేయించుకున్న పెయింటర్ సయ్యద్ గౌస్ కు, ఆయన భార్య సుభాని బేగం కు నిత్యవసర వస్తువులు, దుస్తులు, నగదు రూ. 10వేలును అందజేశారు. మచిలీపట్నం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సంస్థ అధ్యక్షుడు జి కిషోర్ కుమార్ అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ రెండు నెలల్లో జర్నలిస్టులకు, సచివాలయ ఉద్యోగులకు మెగా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. రిజిస్ట్రారు కార్యాలయం వద్ద మొక్కలు నాటే కార్యక్రమం చేబడుతున్నామన్నారు. పదవ తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ఇస్తున్నామన్నారు. హసీంబేగ్ మాట్లాడుతూ మచిలీపట్నం లో పేద విద్యార్థులకు క్యాన్సర్ రోగులకు కుష్టు వ్యాధిగ్రస్తులకు సేవలందిస్తున్నామన్నారు జిల్లా విద్యా నిధి కన్వీనర్ పి శ్రీరామ్ నేతృత్వంలో జిల్లాలో వివిధ మండలాల్లో పేద విద్యార్థులకు సాయం అందిస్తున్నామన్నారు. జిల్లా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కో కన్వీనర్ ముదిగొండ శాస్త్రి మాట్లాడుతూ త్వరలో స్టార్ స్కూలు వద్ద మెగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు.

## ఏఎస్ పేట టిడిపి కార్యకర్త మృతి

**నివాళులర్పించిన రాష్ట్ర డైరెక్టర్ 'అబ్బూరి'**



**అనుమసముద్రంపేట ఫిబ్రవరి 11 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన ఏఎస్పేట గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త సయ్యద్ షఫీ అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. ఈ మేరకు సయ్యద్ షఫీ భౌతికకాయాన్ని రాష్ట్ర ఎడ్యుకేషన్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు సందర్శించి నివాళులర్పించి సంతాపం తెలియజేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కన్వీనర్ వెంట మండలంలోని టిడిపి నాయకులు పాల్గొని సంతాపాన్ని తెలియజేశారు

# నగరం లో నిరంతరాయంగా డీసిల్టింగ్ పనులు జరుగుతూ ఉండాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నగరం లో నిరంతరాయంగా డీసిల్టింగ్ పనులు జరుగుతూ ఉండాని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా వన్ టౌన్ నైజాం గేట్, కేఎల్ రావు ఔటఫాల్ డ్రైన్, ఊర్మిళ సుబ్బారావు నగర్ ఔటఫాల్ డ్రైన్, హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.నైజాం గేట్ ఔటఫాల్ డ్రైన్ వద్ద పేరుకుపోయిన వ్యర్థాలను చూసి, డిసిల్టింగ్ పనులు ఎందుకు చేయటం లేదని అక్కడ ఉన్న సిబ్బందిని అడగగా వారు ఎక్స్కలేటర్ మరమ్మతులో ఉండటం వలన చేయలేకపోతున్నామని తెలుపారు. పారిశుధ్య నిర్వహణకు సంబంధించి ఏ వాహనమైన త్వరగా మరమ్మతులు చేయించి వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని, మరమ్మతులకు ఆలస్యం అవరాదని, ఇంజనీరింగ్ పై ఆగ్రహించారు. ఊర్మిళ సుబ్బారావు నగర్ ఔటఫాల్ డ్రైన్ డిసిల్టింగ్ పనులు పూర్తయ్యాయా లేదా అని పరిశీలించేందుకు అక్కడ రోడ్డు లేకపోవడంతో డ్రోన్ ద్వారా పరిశీలించి మిగిలిన డీసిల్టింగ్ పనులను పూర్తిగా చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఉన్న ఔటఫాల్ డ్రైన్ లలో నిరంతరాయంగా డీసిల్టింగ్ పనులను చేస్తుండాలని, డీసిల్టింగ్ చేసే ప్రక్రియలో మెషిన్లు పాడైపోయినచో వెంటనే వాటిని మరమ్మతులు చేయించి త్వరగా అందుబాటులోకి తీసుకువచ్చి డీసెల్టింగ్ ప్రక్రియకు ఏ మాత్రం భంగం కలిగించరాదని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రజారోగ్యం సిబ్బంది, ఇంజనీరింగ్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి డీసిల్టింగ్ పనులను త్వరగా పూర్తిచేసే ఔట్ఫాల్ డ్రైన్ లలో ఎటువంటి అడ్డంకులు లేకుండా త్వరితగతిన సిల్టను తొలగించాలని అన్నారు. తదుపరి హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల అన్నా క్యాంటీన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణ లో లోపం ఉండరాదని త్రాగునీరు వాడుక నీటి సరఫరా లో అంతరాయం ఉండరాదని ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఏమైనా మరమ్మతులు ఉన్నచో వెంటనే వాటిని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి

**కూటమి కార్పొరేటర్లు హర్షం వ్యక్తం**



**విజయవాడ పశ్చిమ, ఫిబ్రవరి 11: (వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి అద్భుతమైన పనితీరుతో పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని పలువురు కూటమి కార్పొరేటర్లు హర్షతిరేఖాలు వ్యక్తంచేశారు. నియోజకవర్గాల వారీగా గుడ్ గవర్నెన్స్ లో విజయవాడ పశ్చిమ నియోజకవర్గంనకు రాష్ట్రంలోనే మొదటి స్థానం రావడం ఆనందించదగ్గ విషయం అన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల వారీగా గుడ్ గవర్నెన్స్ లో విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి మొదటి స్థానం వచ్చిన నేపథ్యంలో బుధవారం పలువురు కూటమి కార్పొరేటర్లు 48వ డివిజన్ కార్పొరేటర్ అత్తులూరి ఆదిలక్ష్మి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి చంటి,49వ డివిజన్ కార్పొరేటర్ బుల్లా విజయకుమార్, 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి, 45వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య, 48వ డివిజన్ కార్పొరేటర్ అత్తలూరి ఆదిలక్ష్మి, 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్, 53వ డివిజన్ కార్పొరేటర్ మహదేవు అప్పాజీ, 54వ డివిజన్ కార్పొరేటర్ హర్షద్ తదితరులు పాల్గొని మాట్లాడుతూ ఎమ్మెల్యే సుజనా చౌదరి సారథ్యంలో పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. నియోజకవర్గ ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో, విద్యాలయాల అభివృద్ధిలో, వైద్య సదుపాయాల కల్పనలో, కొండ ప్రాంతంలో మెట్లు, మంచినీరు, పలుసేవా కార్యక్రమాలతో పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి పథంలో రాష్ట్రంలోనే ముందు నిలిచిందన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో గతంలో మూలన పడిన నక్షత్రశాలను, గాంధీ హిల్ అభివృద్ధి చేసి సందర్శకులకు అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. గంటల వ్యవధిలోనే సీఎం రిలీఫ్ ఫండ్లను లబ్ధిదారులకు అందజేస్తున్నారనీ వారు చెప్పారు. నియోజకవర్గంలో సుజనా మిత్ర టీం ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. అందుకే రాష్ట్రంలో నియోజకవర్గాల పనితీరులో మొదటి స్థానం పశ్చిమ నియోజకవర్గానికి వచ్చిందన్నారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే సుజనా చౌదరి నేతృత్వంలో మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. తామంతా సుజనా చౌదరి నాయకత్వంలో పశ్చిమ నియోజకవర్గాన్ని ఎల్లవేళలా అభివృద్ధిలో ముందు నిలిచేలా కృషి చేస్తామని వారు చెప్పారు. సమావేశంలో జనసేన నాయకులు అత్తులూరి పెదబాబు, తెలుగుదేశం నాయకులు మైలవరపు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక మహిళల్లో కొత్త ఉత్సాహం, స్ఫూర్తిని నింపుతున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం

- హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి లో కేశినేని ఫౌండేషన్ , ఎన్.ఐ.ఆర్.డి సంయుక్త ఆధ్వర్యంలో 3వ రోజు శిక్షణ
- హ్యాండ్‌మేడ్ పేపర్ తో గిఫ్ట్ బాక్స్ తయారీ , నాణ్యత మెరుగుదల పద్ధతులపై శిక్షణ



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) సారథ్యంలో కేశినేని ఫౌండేషన్ , ఎన్.ఐ.ఆర్.డి సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి.పి.ఆర్. కార్యాలయంలో అందిస్తున్న హ్యాండ్ మేడ్ పేపర్ ప్రొడక్ట్స్ తయారీ పై శిక్షణను ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ఎస్.హెచ్.జి మహిళలు సమర్థంగా వినియోగించుకుంటున్నారు. తమ జీవనోపాధి అవకాశాలను విస్తరించుకునేందుకు వారిలో నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం కొత్త ఉత్సాహం, స్ఫూర్తిని నింపుతోంది.ఫిబ్రవరి 9 వ తేదీ నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు ఐదు రోజుల పాటు జరిగే ఈ శిక్షణా కార్యక్రమంలో మూడవ రోజు బుధవారం ఎన్.ఐ.ఆర్.డిలో ఎస్.హెచ్.జి మహిళలు పొందిన శిక్షణ వివరాలను తెలియజేస్తూ ఎంపీ కేశినేని శివనాథ్, కేశినేని ఫౌండేషన్ కార్యాలయం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసిందిహ్యాండ్ మేడ్ పేపర్ ఉత్పత్తుల తయారీకి సంబంధించి గాంధీ హ్యాండ్ మేడ్ పేపర్ యూనిట్ అధికారి జె.రవీంద్రరావు నేతృత్వంలో ముందుగా గిఫ్ట్ బాక్స్ నిర్మాణం, కొలతలు ఏ విధంగా తీసుకోవాలి, ఉపయోగించే పదార్థాలు, ఫినిషింగ్ ఎలా వుండాలనే విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గిఫ్ట్ బాక్స్‌లో ఉపయోగించే కాగితం, కార్డ్‌బోర్డు, డెకరేటివ్ షీట్లు, గ్లూ వంటి పదార్థాల వినియోగం, మడతలు వేయడం, అతికించడం, అంచుల ఫినిషింగ్ వంటి అంశాలపై వివరంగా శిక్షణ ఇచ్చారు. ఇక ప్రాక్టికల్ సెషన్‌లో విద్యార్థులతో స్వయంగా హ్యాండ్‌మేడ్ గిఫ్ట్ బాక్స్ తయారీ చేయించారు. గిఫ్ట్ బాక్స్ కి సంబంధించిన కట్టింగ్, ఫోల్డింగ్, అసెంబ్లింగ్, ఫినిషింగ్, అలంకరణ వంటి దశలను శిక్షణ పొందుతున్న మహిళలతో చేయించారు. అలాగే కొలతల ప్రకారం కట్ చేయడం, అంచులు సరైన అమరికతో సమానంగా వుండేలా నాణ్యత మెరుగుదల పద్ధతులు కూడా నేర్పించారు. శిక్షణ పొందుతున్న మహిళలు పేపర్ బ్యాగ్స్ తో పాటు గిఫ్ట్ బాక్స్ లు తయారు చేశారు.

# డ్రగ్స్ తీసుకుంటే చేజేతులా జీవితాన్ని నాశనం చేసుకున్నట్లే.

- ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు
- డ్రగ్స్ పై దండయాత్ర సైకిల్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే
- సైకిల్ ర్యాలీ కి మైలవరంలో ఘన స్వాగతం





**మైలవరం ఫిబ్రవరి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తీసుకుంటే చేజేతులా జీవితాన్ని నాశనం చేసుకున్నట్లేనని స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు.డ్రగ్స్ పై దండయాత్ర సైకిల్ ర్యాలీ బుధవారం మైలవరం పట్టణానికి చేరుకుంది.ఈ ర్యాలీలోవిజయవాడ సీపీ ఎస్.వి రాజశేఖరబాబు, ఏ సి పి వై. ప్రసాద రావు, స్థానిక పోలీసు అధికారులతో పాటు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పాల్గొన్నారు.ఈ ర్యాలీకి మైలవరం పోలీస్ ఉన్నతాధికారులు,సిబ్బంది స్థానిక టీడీపీ నాయకులు, మహిళలు ఘనంగా స్వాగతం పలికారు.విద్యార్థులు, ప్రజలు డ్రగ్స్‌కు వ్యతిరేకం గా ప్రతిజ్ఞ చేశారు. డ్రగ్స్ వద్దు బ్రో సైకిల్ తొక్కు బ్రో, సిగరెట్టు-రోగానికి మొదటి మెట్టు, గుట్కా- నరకానికి దగ్గరి దారి, గంజాయి- శ్మశానంలో చోటు ఖరారు,డ్రగ్స్- ఆ మూడింటికీ మించి అంటూ నినాదాలు చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ దేశాన్ని ప్రేమించే వారైతే డ్రగ్స్ కు దూరంగా ఉండండాలన్నారు.గంజాయి, డ్రగ్స్ బారిన పడితే ఏదో ఒకరోజు పట్టుబడక తప్పదని ఎన్‌డీపీఎస్ యాక్టు కింద అరెస్టయితే వారి జీవితంపై పిడుగు పడ్డట్టేనని,కనీసం పదేళ్ల జైలు శిక్ష పడుతుందని తెలిపారు.డ్రగ్స్, గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు యువత, విద్యార్థుల జీవితాలను చిత్తు చేస్తున్నాయని,ఎన్నో దుష్పరిణామాలకు కారణమవుతున్నాయని అన్నారు.ప్రజల భాగస్వామ్యంతో రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి వినియోగం లేకుండా చేయడమే తమ ధ్యేయమని స్పష్టం చేశారు.డ్రగ్స్ మీకు, మీ కుటుంబానికే కాదు సమాజానికి, దేశానికీ కూడా నష్టమే అన్నారు.డ్రగ్స్‌కు దూరంగా లక్ష్య సాధన కు దగ్గరగా ఉండాలన్నారు.స్నేహితులు, తెలిసిన వారు ఒత్తిడి చేశారనో, ఆసక్తితోనో ఒకసారి మత్తుకు అలవాటు పడితే శారీరకంగా, మానసి కంగానే కాకుండా మొత్తం జీవితాన్నే కోల్పోతార ని వెల్లడించారు.తల్లిదండ్రులు కూడా పిల్లల్ని నిరంతరం గమనిస్తూ ఉండాలనీ,వారి ప్రవర్తనలో తేడా కనిపిస్తే వెంటనే అప్రమత్తం కావాలన్నారు. తక్షణమే వారికి కౌన్సిలింగ్ ఇచ్చి దురలవాట్లను మాన్పించాలని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు సూచించారు.ఈ కార్యక్రమంలో మైలవరం ఏఎంసి చైర్మన్ పొనకల్ల నవ్య శ్రీ, ఎస్ వి నివృత రావు,లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రెసిడెంట్ జి. శ్రీనివాస రెడ్డి,నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు,సిఐ దాడి చంద్రశేఖర్, ఎస్ఐ సుధాకర్, లంక లితీష్, మైలవరం సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ చైర్మన్ చారుగుండ్ల ప్రసాద్,ఎన్డీఏ కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పద్మశ్రీ ఘంటసాల వర్ధంతి.



**మచిలీపట్నం ఫిబ్రవరి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ, జిల్లా కేంద్ర గ్రంథాలయం- మచిలీపట్నం లో బుధవారం ఘంటసాల 53వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ లైబ్రరీయన్ బీరం. వెంకటరమణ పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు చిత్రపటానికి పాఠకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఘంటసాల తెలుగు సినీ సంగీత దర్శకులు, నేపథ్య గాయకులు అని, గంభీరమైన స్వరంతో చరిత్రలో నిలిచిపోయే పాటలు పాడిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ప్రసిద్ధమైనవి భగవద్గీత,పాతాళ భైరవి,దేవదాసు ,మూగమనసులు జగదేకవీరుని కథ,పాండురంగ మహత్యం,కాళిదాసు,పుష్పవిలాపం, మొదలైన ప్రసిద్ధి చెందిన సినిమాలలో పాటలు ఆలపించారు ఘంటసాల వెంకటేశ్వరరావు. ఘంటసాల 1974 ఫిబ్రవరి 11న స్వగ్రామం కృష్ణా జిల్లా చౌటుపల్లి గ్రామం లో స్వర్గస్తులైనా అని తెలిపారు. ఆయన సినీ జగత్తు లో పేరు స్వర్ణాక్షరాలతో లిఖించి చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది /పాఠకులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నివారణ గోడ పత్రిక ఆవిష్కరణ




**మచిలీపట్నం ఫిబ్రవరి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఈ నెల 17 న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని 19 ఏళ్లలోపు పిల్లలందరికీ ఆల్బెండాజోల్ మాత్రలు వేసేలా చూడాలని జిల్లా కలెక్టర్ అన్నారు. మచిలీపట్నం జిల్లా కలెక్టర్ ఆఫీసులో అన్ని శాఖల సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ డి కె బాలాజీ తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబందించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం సంబంధిత శాఖ అధికారులు ఈ కార్యక్రమానికి సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ పి యుగంధర్ మాట్లాడుతూ బాలబాలికల జీర్ణ వ్యవస్థలో చేరిన నులి పురుగుల వలన రక్త హీనత ఏర్పడుతుందని, వీటిని అరికట్టేందుకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండుసార్లు నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా చేపడుతున్నామని అన్నారు. అంగన్వాడీ, అన్ని ప్రభుత్వ ప్రైవేటు యాజమాన్యాల పాఠశాలలు, జూనియర్, డిగ్రీ, నర్సింగ్ సాంకేతిక కళాశాలలో ఈ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ నెల 17న మాత్రలు తీసుకొని వారికి మరల 24వ తేదీన మాప్ అప్ డే నిర్వహించి మాత్రలు అందజేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ నవీన్, ఆర్బీఎస్ కార్యక్రమ నిర్వహణాధికారి డా. హిమబిందు, ఆర్బీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి వెలుగును అందించిన శాస్త్రవేత్త థామస్ అల్వా ఎడిసన్



**హనుమాన్ జంక్షన్, ఫిబ్రవరి11(వార్తాప్రభ)** మద్దాయి కుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రముఖ శాస్త్రవేత్త థామస్ ఆల్వా ఎడిసన్ 179వ జయంతి వేడుకలు ప్రధానోపాధ్యాయులు దారపురెడ్డి భాస్కర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. థామస్ ఆల్వా ఎడిషన్ చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. అంధకారంలో ఉన్న ప్రపంచానికి తన పరిశోధనల ద్వారా విద్యుత్ బల్బును కనుగొని ప్రపంచానికి వెలుగును అందించిన గొప్ప శాస్త్రవేత్త థామస్ ఎడిషన్. బాల్యంలో పాఠశాలలో చదవకపోయినా తల్లి ప్రోత్సాహంతో ఎన్నో నూతన ఆవిష్కరణలు కనుక్కొని సుమారు 1000 నూతన ఆవిష్కరణలకు పేటెంట్ హక్కు పొందిన గొప్ప మేధావి థామస్ ఆల్వా ఎడిసన్ అని, ఆయన జీవిత చరిత్ర నేటితరం విద్యార్థులకు ఆదర్శనీయమని, తన పరిశోధనలో ఎన్నో అవరోధాలను ఎదుర్కొని, పేదరికం అధిగమించి కృషి పట్టుదల వదలక ఫోనో గ్రాఫ్ మోషన్ పిక్చర్ కెమెరా వంటి వి ఆయన ఆవిష్కరణలే ఎడిసన్ చెప్పిన సూత్రం ప్రతిభ కేవలం ఒక్క శాతం మాత్రమేనని కష్ట పడటం తొంబై తొమ్మిది శాతం ద్వారానే విజయాలు సాధించబడతాయని నేటి తరం విద్యార్థులు తెలుసుకోవాలని భాస్కర్ రావు సూచించారు. ఈ కార్యక్రమానికి తెలుగు ఉపాధ్యాయులు యు శివ నాగరాజు, గణిత ఉపాధ్యాయులు పి నాగేంద్రరావు, ఆంగ్లోపాధ్యాయులు బి జాన్సన్ లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నందు హుండీ ఆదాయం 78 లక్షలు



**పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 11( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నందు బుధవారం హుండీ లెక్కింపు నిర్వహించారు.71 రోజులకు గాను శ్రీ తిరుపతమ్మ అమ్మవారి సాధారణ ఖాతా ద్వారా 78,12,667/- రాగా,మిశ్రమ బంగారం 50 గ్రాములు,మిశ్రమ వెండి 220 గ్రాములు వచ్చినట్లు డిప్యూటీ కమిషనర్ మరియు ఆలయ ఈ ఓ. బి. మహేశ్వర రెడ్డి తెలిపారు.అలాగే విదేశీ కరెన్సీ యూఎస్ ఏ:-12 డాలర్స్,సౌదీ రియల్స్:-10,మలేషియా రింగ్గిట్స్:-1,ఆస్ట్రేలియా డాలర్స్:-20 వచినవి అని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ప్రకటన లో తెలియ జే శారు..ఈ హుండీ లెక్కింపులో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి సురేష్, డిప్యూటీ కమిషనర్ మరియు దేవస్థాన కార్యనిర్వాహణాధికారి మహేశ్వర్ రెడ్డి, ఈఈ రమ,గ్రామ పెద్దలు,దేవస్థాన సిబ్బంది మరియు సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## పశువులుకు గర్భ కోశ నియంత్రణకు రైతులకు సూచనలు : పశుసంవర్ధక శాఖ



**రౌతులపూడి ఫిబ్రవరి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రౌతులపూడి మండలం లచ్చిరెడ్డిపాలెం గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో లేగ దూడల ప్రదర్శన, ఫెర్టిలిటీ క్యాంపు ను నిర్వహించటం జరిగింది ఈ కార్యక్రమానికి కాకినాడ డిఎల్డిఎ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డా:కాంతారావు పశు వైద్యురాలు డా: కళ్యాణి శంఖవరం పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డా: పి.మనోజ్ కుమార్ రౌతులపూడి పశు వైద్యురాలు డా:సిహెచ్. ఇందు ప్రియ ములగపూడి పశు వైద్యులు డా: రామ్మోహన్,అంబులెన్స్ డా: సాత్విక ఎహెచ్ఎలు సిబ్బంది పాల్గొనటం జరిగింది లేగ దూడల ప్రదర్శనలో 55 దూడలను తీసుకురగా అందులో ఆరోగ్యవంతమైన దూడలను గుర్తించి ప్రథమ ,ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు.48 పశువులకు గర్భకోశ వ్యాధి,చూడి నిర్ధారణ పరీక్షలు చెయ్యటం జరిగింది పశువులను తీసుకువచ్చిన రైతులకు మందులు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులకు బహుమతులు ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అల్లం ప్రసాద్, చిట్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 100 డేస్ యాక్షన్ ప్లాన్ అమలు పై తనిఖీ



**చేజర్ల ఫిబ్రవరి 11 (వార్తాప్రభ)** 10వ తరగతి విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా అమలులో ఉన్న "100 డేస్ యాక్షన్ ప్లాన్ కార్యక్రమానికి సంబంధించిన మార్గదర్శకాలను శ్రీయుత డి.ఈ.ఈ సి.హెచ్.సురేష్ బాబు (స్పెషల్ ఆఫీసర్) మరియు శ్రీయుత తహశీల్దారు చేజర్ల మండలం వారు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా రైజింగ్ స్టార్స్ మరియు షైనింగ్ స్టార్స్ గా గుర్తించిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధతో అదనపు అధ్యయన గంటలు రోజువారీ పాఠ్య ప్రణాళిక నిరంతర మూల్యాంకనం మరియు పరీక్షా సిద్ధత కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల అభ్యాస స్థాయిని మెరుగుపరచి పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని వారు పేర్కొన్నారు.

## శ్రీముక్తికాంత ముక్తేశ్వరస్వామి ఆలయం కు వెండి అభరణాలు బహుకరణ



**హనుమాన్ జంక్షన్,ఫిబ్రవరి 11 (వార్తాప్రభ)**బాపులపాడు మండలం పెరికీడు గ్రామంలోని శ్రీ ముక్తికాంత ముక్తేశ్వర స్వామివారి దేవస్థానం కు మచిలీపట్నంకు చెందిన శివలెంక విద్యాసాగర్, అమృతవల్లి జ్ఞాపకార్థం వారి కుమారులు శివ శంకర్, శ్రీ నగేష్,మహేష్, కుమార్తెలు బాలభ్రమర, లలిత లు 3,50,000 లక్షల రూపాయల విలువైన 1,250 గ్రాముల వెండి అభరణాలను బుదవారం కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో నక్కా బాబు,కొల్లిమర్ల వెంకట రంగారావు,పుట్టి కోటేశ్వరరావు, నందూరి సత్య వేంకటేశ్వర శర్మ,పుట్టి వీర్రాజు అర్చకులు కుందుర్తి శ్యామ్, కుందుర్తి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల జీవనోపాధి పెంచడమే ప్రభుత్వం లక్ష్యం



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 11 (వార్తా ప్రభ ప్రతినిధి):** మత్స్యకారులు జీవనోపాధి పెంపొందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న అన్నారు. మండల పరిధిలోని తుమ్మలపాలెంలో మత్స్య శాఖ ఆధ్వర్యంలో 4.80 లక్షల చేప పిల్లలను బుధవారం కృష్ణా నదిలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్తులో చేపల ఉత్పత్తి, మత్స్య సంపద పెరుగుదలకు దోహదం చేస్తుందన్నారు. మత్స్య సంపద పెరగడం వల్ల 1500 మంది మత్స్యకారుల ఆదాయం, జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడతాయని చెప్పారు. చేప పిల్లలను విడుదల చేయడం వల్ల మత్స్య ఉత్పత్తిలో 15 శాతం వృద్ధి రేటు సాధించే అవకాశం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో తుమ్మలపాలెం సర్పంచ్ బొమ్ము వెంకట రమణ, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి అక్కల గాంధీ, మత్స్యశాఖ జిల్లా అధికారి చక్రాణి, విజయవాడ ఎఫ్ డీవో తేజశ్వి, మత్స్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



పలు స్వచ్ఛంద సంస్థల్లో చురుగ్గా పాల్గొంటూ తన వంతు సేవలు అందిస్తున్న సామాజిక కార్యకర్త పల్లపు అనీల్ పుట్టినరోజు వేడుకల్లో పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొని, ఈ క్రమంలో అనీల్‌ను దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపిక మరియు పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కడియాల ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కడియాల గణేష్, నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్, భీమేశ్వరాలయ కమిటీ ఛైర్మన్ పట్టపు చిన్న, ఎఫ్‌పిఎఫ్ కన్వీనర్ డిఆర్బీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి సేవలకు గుర్తింపే రాష్ట్రంలో టాప్ వన్ పొజిషన్

### బిజెపి యువనాయకులు పోతిన అవినాష్



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలోని ఏ ఇతర నియోజకవర్గంలోనూ జరగనంత అభివృద్ధిని చూపిస్తున్న విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు సుజనా చౌదరి రాష్ట్రంలోనే నెంబర్ వన్ ర్యాంకు సాధించడం మనకు ఎంతో గర్వకారణం అని బిజెపి యువనాయకులు పోతిన అవినాష్ అన్నారు. విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు సుజనాచౌదరి నియోజకవర్గంలో ఎక్కువగా ఉండరని, ప్రజలకు అందుబాటులో లేరని, నియోజకవర్గంలో కనే కనిపించరూ అని ఆరోపించే చపలత్వ నోళ్లకు ఇదే తిరుగులేని సమాధానం. నాయకుడు అనే వాళ్ళు ప్రజలకు ఏమి చేస్తున్నాం, ఇంకా ఇంకా ఎం చేయగలం అనే తపనతో ఉంటే చాలు ఏం సాధించగలరో మన ఎమ్మెల్యే సుజనా చౌదరి చేసి చూపించారని తెలిపారు. ఇన్ని దశాబ్దాలుగా ఇక్కడ నుంచి ప్రాతినిధ్యం వహించిన నాయకులు చెయ్యలేని పనులను చేసి చూపించి, మొన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నియోజకవర్గాల సర్వేలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గమునకు 93%తో మొదటి స్థానం రావడమే సుజనాచౌదరి పని తీరు తెలుస్తుంది. నో చందా నో దందా అని చెప్పి ప్రజల నుంచి అక్రమ వసూలు చేస్తున్న వారిని అరికడుతూ, కాంట్రాక్టర్లు తప్పుడు అంచనాలు వేస్తూ ప్రభుత్వానికి చేస్తున్న నష్టాన్ని గుర్తించి వాటికి అడ్డుకట్ట వేస్తూ, ప్రజలకు ముఖ్యంగా కావాల్సింది విద్య, వైద్యం అని ప్రభుత్వ పాఠశాలలు మరియు కాలేజీలు సుజనా ఫౌండేషన్ ద్వారా అభివృద్ధి చేస్తూ, సుజనా ఫౌండేషన్ ద్వారా ఉచిత మొబైల్ వైద్యసేవలును ప్రజలకు చేరువ చేసి నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా ఆయన అండదండగా ఉంటున్నారని, అదే కాకుండా కలరా ఆసుపత్రి , షేక్ రాజా సాహెబ్ ఆసుపత్రిని కూడా ఆధునికీకరణ చేస్తూ పేద, మధ్య తరగతి వారికి పరిస్థితికి తగినట్లు ప్రభుత్వం నుంచి ఎల్వోసి లేదా ముఖ్యమంత్రి సహాయ నిధిలను జారీ చేయిస్తూ ఆదుకుంటున్నారు అని అన్నారు. దేశ, రాష్ట్ర చరిత్రలో ఎవరు చెయ్యని, చెయ్యలేని ఆలోచన చేసి ఎక్కడ లేని విధంగా సుజనా మిత్ర అని డివిజన్కు ఒక ప్రతినిధిని నియమించి శాసనసభ్యులు కార్యాలయాన్ని ప్రజల వద్దకు చేర్చిన ఘనత ఒక్క సుజనాచౌదరిదే. స్వయానా భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యానాయుడు శాసనసభ్యులు అంటే సుజనాచౌదరి లా ఉండాలి అని అనేంతగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ర్యాంకింగ్ లో రాష్ట్రంలోనే మొదటి స్థానం సాధించిన సుజనాచౌదరి కి శుభాకాంక్షలు మరియు ధన్యవాదములు అని పోతిన అవినాష్ తెలిపారు.

# గ్రామస్తుల హృదయాల్లో స్థానం సంపాదించిన సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి








**పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 11( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు మేజర్ గ్రామపంచాయతీకి ఆదర్శ నాయకత్వం సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి.ఎన్టీఆర్ జిల్లా, పెనుగంచిప్రోలు మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధి పథంలో దూసుకుపోతుండటానికి ప్రధాన కారణం సర్పంచ్ శ్రీమతి వేల్పుల పద్మ కుమారి కృషి అని గ్రామస్తులు ఆనందంగా అభినందిస్తున్నారు.ఆమె బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతమై,ప్రతి ఇంటిలో సంతృప్తి వాతావరణం నెలకొంది."మన గ్రామం -- మన గౌరవం" అనే భావంతో పని చేస్తున్న పద్మ కుమారి,ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కరించే తీరుతో అందరి ప్రశంసలు అందుకుంటున్నారు.ఆమె కేవలం సర్పంచ్ మాత్రమే కాదు, గ్రామాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని పనిచేసే దూరదృష్టి కలిగిన ప్రజానాయకురాలు.మహిళలకు అండగా నిలుస్తూ,స్వయం సహాయక సంఘాల బలోపేతం ద్వారా వారికి ఆర్థిక స్థిరత్వం కల్పించడంలో ఆమె పాత్ర విశేషం.యువతకు ప్రోత్సాహం,వృద్ధులకు ఆదరణ, రైతులకు సహకారం ప్రతి వర్గాన్ని సమానంగా ఆదరిస్తూ ముందుకు సాగుతున్న నాయకురాలిగా ఆమె పేరు పొందారు."క్లీన్ అండ్ గ్రీన్" అనే నినాదాన్ని గ్రామ ప్రజల హృదయాల్లో నాటుతూ,ప్రతి ఇంటి ముందూ శుభ్రత, ప్రతి వీధిలో పచ్చదనం కనిపించేలా చేసిన తీరు అభినందనీయం.50 లక్షల రూపాయలతో నిర్మించిన ఉద్యానవనం కేవలం ఒక పార్క్ కాదు --- అది గ్రామ ప్రజల ఆనందానికి నిలయంగా మారింది. పిల్లల నవ్వులు,యువత ఉత్సాహం, వృద్ధుల ప్రశాంత నడకలు... ఇవన్నీ ఆమె అభివృద్ధి దృష్టికోణానికి సాక్ష్యాలు.మంచినీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలనే సంకల్పంతో జలజీవన్ మిషన్ ద్వారా కోట్ల రూపాయల పనులు చేపట్టి ప్రతి ఇంటికి తాగునీరు అందించే దిశగా తీసుకున్న చర్యలు ఆమె బాధ్యతాయుత నాయకత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయి.ప్రజలతో సాన్నిహిత్యం, పారదర్శకత, కష్టపడి పనిచేసే ధోరణి ఆమె ప్రత్యేకత.గ్రామంలో జరిగే ప్రతి కార్యక్రమంలో స్వయంగా పాల్గొని, ప్రజలతో మమేకమవుతూ సేవా భావంతో పనిచేస్తున్నారు.అందుకే గ్రామస్తులు ఆమెను కేవలం సర్పంచ్‌గా కాకుండా, కుటుంబ సభ్యురాలిగా భావిస్తున్నారు.పెనుగంచిప్రోలు అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న వేల్పుల పద్మ కుమారి కి గ్రామ ప్రజలు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఆమె నాయకత్వంలో గ్రామం మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆశిస్తున్నారు.గ్రామం అంటే పరిశుభ్రత, పచ్చదనం, అభివృద్ధి,పారదర్శకత - ఈ నాలుగు అంశాలను సమన్వయం చేసి ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడం ఆమె విశిష్టత.నిజం ఆలస్యంగా అయినా గెలుస్తుంది" అనే నమ్మకంతో ప్రజాసేవను ధర్మంగా భావించి కృషి చేస్తున్నారు. అందుకే ప్రజలు ఆమెపై అపారమైన విశ్వాసం ఉంచుతున్నారు.పెనుగంచిప్రోలు అభివృద్ధి పథంలో దూసుకెళ్తుండటానికి ప్రధాన కారణం వేల్పుల పద్మ కుమారి కృషి, పట్టుదల, పారదర్శకత.ప్రజల ఆరోగ్యం ఆమెకు ప్రథమ ప్రాధాన్యత.రాష్ట్రంలోనే మొట్టమొదటి సోలార్ సచివాలయం నిర్మించడం ద్వారా పునరుత్పాదక శక్తి వినియోగానికి నాంది పలికారు. చెత్త నుండి సంపద కేంద్రాన్ని ఏర్పాటు చేసి వ్యర్థాలను విలువైన వనరులుగా మార్చడం ద్వారా పర్యావరణ పరిరక్షణలోనే కాదు,సృజనాత్మక పరిపాలనలో కూడా ఆదర్శంగా నిలిచారు.చెత్త కుప్పలు లేకుండా, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించడం ఆమె కృషి ఫలితం.ఎన్టీఆర్ జిల్లాలోనే కాదు,రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం ప్రశంసలు అందుకోవడం ఆమె కృషికి నిదర్శనం.భవిష్యత్ తరాలకు శుభ్రమైన పర్యావరణాన్ని అందించాలనే ఆలోచనతో తీసుకున్న ఈ నిర్ణయం ఆమె ముందుచూపును చాటుతోంది.విమర్శలు వచ్చినా, ఆరోపణలు వచ్చినా- ఆమె స్థిరంగా నిలబడి పని చేస్తూ ముందుకు సాగుతున్నారు.పెనుగంచిప్రోలు మేజర్ గ్రామపంచాయతీ చరిత్రలో స్వర్ణాక్షరాలతో నిలిచే నాయకత్వం వేల్పుల పద్మ కుమారి ది అని నిస్సందేహంగా చెప్పవచ్చు.ఆమె నాయకత్వం మరెన్నో గ్రామాలకు ప్రేరణగా నిలుస్తుందని గర్వంగా చెప్పవచ్చు.ఇలాంటి ధైర్యవంతురాలు, దూరదృష్టి కలిగిన మహిళా నాయకురాలు గ్రామానికి దక్కడం నిజంగా అదృష్టం.

# ప్రభుత్వం ఇచ్చే అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలి

### బడ్జెట్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 11(వార్తా ప్రభ ప్రతినిధి):**స్థానిక నిమ్రా ఇంజనీరింగ్ మరియు ఫార్మాశీ కళాశాలలో వికసిత భారత్ బడ్జెట్ 2026- 2027 పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ చిగురుపాటి నరేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బడ్జెట్ పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. నేటి యువత ప్రాధాన్యత కలిగిన అంశాలపై అవగాహన పెంచుకోవాలని అదేవిధంగా, భవిష్యత్తు లో ఎలా ఎదగాలో వివరించారు. టెక్నాలజీకి బానిసలు కాకుండా అవసరమైనంత వరకు ఉపయోగించుకొని విద్యపై దృష్టి సారించాలని తెలిపారు. నేడు సమాజం లో జరుగుతున్న మార్పులను గమనిస్తూ ఉండాలని, ఉద్యోగ అవకాశాల కోసమే మాత్రమే కాకుండా పరిశ్రమ స్థాపించి మరో నలుగురికి అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం ఇచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిగురుపాటి లక్ష్మీ, బిజెపి ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి, మారాసు కృష్ణ మోహన్, బిజెపి ఎన్టీఆర్ జిల్లా ఐటీ కన్వీనర్ తుమ్మల శ్రీ కుమార్,బిజెపి సీనియర్ నాయకులు నక్క రమేష్, భాస్కర రావు, విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గుడివాడ లో ఘనంగా ఘంటసాల వర్ధంతి వేడుకలు





**గుడివాడ ఫిబ్రవరి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి):** తెలుగు మహిళా వాకర్స్ క్లబ్ మరియు ది గుడివాడ మహిళా వాకర్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం అమరగాయకుడు, గాన గంధర్వుడు ఘంటసాల వెంకటేశ్వరరావు 52వ వర్ధంతిని పురస్కరించుకొని పాత మునిసిపల్ ఆఫీసు వద్ద నున్న వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగు మహిళా వాకర్స్ క్లబ్ అధ్యక్షులు యార్లగడ్డ సుధారాణి, ది గుడివాడ మహిళా వాకర్స్ క్లబ్ దీవెన లు మాట్లాడుతూ ఘంటసాల తన గాత్రంతో తెలుగు పాటను ప్రపంచవ్యాప్తంగ చేశారని కొనియాడారు. ఘంటసాల స్వాతంత్ర్య సమరయోధుడని, తన గళంతో ప్రజలను చైతన్య పరిచారని తెలిపారు. ముఖ్యంగా తెలుగు భాష ఉన్నంతవరకు ఘంటసాల చిరస్మణీయంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ ప్రతిమ, వీరమాచినేని శైలజ వేమూరి ప్రతిమ ట్రజరర్ చల్లా ఈశ్వరి దేవి యార్లగడ్డ సాంబశివరావు చింతపల్లి శ్రీ సులక్షణ తదితరులు పాల్గొన్నారు.

**మానవతా గుడివాడ అధ్యక్షుడు దండమూడి సీతారామస్వామి ఆధ్వర్యంలో..** :గుడివాడ రూరల్ మండల పరిధిలోని చౌటపల్లి గ్రామం సెంటర్ లోని ఘంటసాల వెంకటేశ్వరరావు విగ్రహానికి మానవతా స్వచ్ఛంద సంస్థ గుడివాడ శాఖ అధ్యక్షుడు, రిటైర్డు హెచ్ ఓ డి కామర్స్ డిపార్ట్మెంట్ దండమూడి సీతారామస్వామి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘంటసాల సన్నివేశాన్ని పూర్తిగా అవగాహన చేసుకున్న తర్వాత భావప్రకటనతో పాడేవారన్నారు. ఆణిముత్యాలు లాంటి ఎన్నో పాటలతో ప్రేక్షకులను రంజింపచేసిన గొప్ప గానగాంధర్వుడు ఘంటసాల అన్నారు. ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కోసం అమరణ దీక్ష చేస్తూ మృతి చెందిన పొట్టి శ్రీరాములు శవయాత్రలో పాల్గొని దేశభక్తి పాటలు పాడిన మహనీయుడన్నారు. తొలుత చౌటపల్లి -గ్రంథాలయంలో ఆయనకు పూలమాలలో వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అట్లూరి నాగేంద్ర ప్రసాద్, అవిర్నేని వెంకటేశ్వరరావు, స్థానికులు అట్లూరి తిరుమలరావు, దగ్గు మిల్లి సోమేశ్వరావు గ్రంథాలయ నిర్వాహకుడు రత్న చంద్ర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైజ్ నైపుణ్యంతో ఆర్థిక స్వావలంబన

### - కొనసాగుతున్న సోలార్ టెక్నీషియన్ శిక్షణ



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 11 (వార్తా ప్రభ ప్రతినిధి):** మహిళల ఆర్థిక స్వావలంబన సాధనలో భాగంగా ఇబ్రహీంపట్నం మండలం,గుంటుపల్లి రైజ్ కేంద్రం ద్వారా అందిస్తున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమం ద్వారా మహిళలకు ఆధునిక నైపుణ్యాలు, వ్యాపార నిర్వహణ పాఠాలు, డిజిటల్ పరిజ్ఞానం అందిస్తూ స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. మహిళల ఉపాధిని విస్తృతం చేసే సమగ్ర కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల మహిళలకు ప్రత్యేక శిక్షణలు, ఆర్థిక సహాయం, మార్కెటింగ్ మార్గదర్శకత అందిస్తున్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళల్లో వ్యాపార నైపుణ్యాల పెంపు, చిన్న మరియు సూక్ష్మ వ్యాపారాల స్థాపనకు ప్రోత్సాహం కల్పిస్తున్నారు. రైజ్ కేంద్రం ద్వారా నిరంతర శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం సోలార్ టెక్నీషియన్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ రంగం ప్రస్తుతం వడివడిగా ముందుకెళ్తున్న నేపథ్యంలో స్వయం ఉపాధి అవకాశాలు విస్త్రతం కానున్నాయి.

## పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయకు బీజేపీ నేతల నివాళులు



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 11(వార్తా ప్రభ ప్రతినిధి)**జనసంఘ్ వ్యవస్థాపకులు, "అంత్యోదయ" కార్యక్రమానికి ఆద్యులు "ఏకాత్మ మానవతా సిద్ధాంత కర్త" భారతీయ జనతా పార్టీ మూల సిద్ధంత కర్త స్వర్గీయ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ 58 వ వర్ధంతి సందర్భం గా ఈ రోజు కొండపల్లి మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ ఆఫిస్ నందు మున్సిపాలిటీ అధ్యక్షురాలు తమ్మినేని మాధురి ఆధ్వర్యంలొ ఆయనకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది . ఈ కార్యాక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు నూతులపాటి బాలకోటేశ్వర రావు (బాల) గారు ,రేగళ్ల రఘునాద్ రెడ్డి గారు,ప్రధాన కార్యదర్శులు దాము భవాని, సేనాపతి నాగమణి, కిసాన్ మోర్చా జి ఎస్ కునాల యుగంధర్, ఓబిసి మోర్చా సెక్రటరి కృష్ణ కుమారి ,మహిళా మోర్చా అధ్యక్షురాలు కనకదుర్గా, మున్సిపాలిటీ సెక్రటరీ కృష్ణం రాజు, బెనర్జీ, సంజయ్,తిరుపతమ్మ, హిమాత్, రమణ మూర్తి, వెంకట పద్మారావు, సత్తిరాజు మరియు కార్యకర్తలు పాల్గున్నారు.

## ఆహార నియమాల వల్ల క్యాన్సర్ దూరం

### - కెయూ ఉపకులపతి ఆచార్య కె రాంజీ
### - ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యములో క్యాన్సర్ అవగాహన సదస్సు



**మచిలీపట్నం ఫిబ్రవరి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రోజు వారి ఆహారపు అలవాట్లు మార్చుకోవడం ద్వారా క్యాన్సర్ రాకుండా చూసుకోవడం సాధ్యమవుతుందని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ అన్నారు. మణిపాల్ ఆస్పత్రికి సౌజన్యం తో కృష్ణా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ 1,2,3 ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ల ఆధ్వర్యములో బుధవారం క్యాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంక్ ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్స్ తో పాటు ఆర్డర్ ల పై కొనుగోలు చేస్తున్న ఆహార పదార్థాల తయారీలో క్యాన్సర్ కారక పదార్థాలు ఎక్కువగా వినియోగించడం జరుగుతుందన్నారు. ఇటువంటి ఆహారపు అలవాట్లు మార్చుకోవడం ఎంతైనా అవసరమన్నారు. మహిళలు ముఖానికి పసుపు రాసుకునే అలవాటు మన పూర్వీకులు నేర్పించడానికి ప్రధాన కారణం క్యాన్సర్ రాకుండా పసుపు నిరోధిస్తుందని అన్నారు. రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు మాట్లాడుతూ తొలి దశలో క్యాన్సర్ ను గుర్తిస్తే నివారణ సులభం అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష మాట్లాడుతూ క్యాన్సర్ రాకుండా ముందుస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఉత్తమం అని చెప్పారు. ఎన్ ఎస్ ఎస్ విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం శ్రావణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మణిపాల్ ఆసుపత్రి క్యాన్సర్ వైద్యులు డా. భవాని, డా. శ్రీదివ్య లు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా క్యాన్సర్ పై అవగాహన కల్పించారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారిణి డా. సల్మా, డా. శేషా రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్లేట్లు, గ్లాసులు పంపిణీ



**నందిగామ ఫిబ్రవరి 11 (వార్త ప్రభ)** లయన్స్ క్లబ్ ఆఫ్ నందిగామ వారి ఆధ్వర్యంలో బుధవారం అనాసాగరం ఎంపీపీ స్కూల్ విద్యార్థులకు 10,000 విలువ గల ప్లేట్స్ గ్లాసులు. కొమ్మినేడి దేవమ్మ జ్ఞాపకార్థం వారి మనవడు సంతోష్ పుట్టినరోజు సందర్భంగా కొమ్మినేడి సత్యనారాయణ సౌజన్యంతో విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాలంపాటి ప్రసాదు మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలకు అనవసరమైన ఖర్చులు తగ్గించి విద్యార్థులకు పేదలకు సర్విస్ చేయడం ద్వారా సమాజం వర్ధిల్లుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మందడపు సీతారామయ్య,గోపు సుబ్రహ్మణ్యం,తొర్లికొండ సీతారామయ్య,ఆర్ ఎల్ నరసింహారావు,చల్ల గాంధీ, చెరుకూరి శ్రీనివాసరావు, ఎం హనుమాన్ రాజు, పాములపాటి రామ్మోహన్, మెల్లెంపుడి గోపి మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188